www.vishalabharati.com
epaper.vishalabharati.com

శనివారం, హైదరాబాద్
22 ఆగస్టు 2026
సంపుటి:4 సంచిక: 227

విశాల భారతి
తెలుగు దినపత్రిక

## భూ సమస్యలకు చెక్



- ఏడాదిన్నరలోపు భూ రీసర్వే పూర్తి
- తొలి దశలో జిల్లాకు 70 గ్రామాలు
- నకిలీ పాస్ పుస్తకాలు రద్దు
- నూకలపల్లికి రూ.32 కోట్లతో వసతులు
- ఇందిరమ్మ ఇళ్లకు అర్హతే ప్రామాణికం
- ఇద్దరు చిన్నారుల కుటుంబాలకు రూ.5 లక్షల పరిహారం

02

# పనిని బట్టి రేటు.. కాదంటే లేటు!

## 7 ఆర్టీఏ కార్యాలయాల్లో 550–600 మంది ఏజెంట్లు

స్లాట్ల కోసం బ్రోకర్లపై ఆధారపడుతున్న వాహనదారులు


- ఒక్కో ఫైల్‌కు రూ.500–రూ.800 వరకు వసూళ్లు
- ఫైళ్ల పై స్టార్ మార్కులు, కోడ్ పదాల వ్యవహారం
- కొండాపూర్, నాగోల్, మేడ్చల్‌లో ఏసీబీ తనిఖీలు
- ఆన్‌లైన్ సేవలున్నా తగ్గని దళారుల ప్రభావం

తెలంగాణ ఆర్టీఏ కార్యాలయాల్లో అవినీతి ఆరోపణలు మళ్లీ చర్చనీయాంశంగా మారాయి. ప్రభుత్వం ఆన్‌లైన్ సేవలు అందుబాటులోకి తెచ్చినా క్షేత్రస్థాయిలో దళారుల ప్రభావం తగ్గలేదని వాహనదారులు చెబుతున్నారు. పనిని బట్టి రేటు, కాదంటే లేటు అన్న పరిస్థితి చాలాచోట్ల కనిపిస్తోందని ఫిర్యాదులు ఉన్నాయి. ఇటీవల ఏసీబీ ఆకస్మిక తనిఖీల్లో బయటపడిన అంశాలు వ్యవస్థలోని లోపాలను స్పష్టంగా చూపించాయి. ఫైల్ కదలిక నుంచి లైసెన్స్, వాహన రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్ సేవల వరకు అదనపు డబ్బు డిమాండ్ చేస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. సామాన్యులు నేరుగా సేవలు పొందేలా రూపొందించిన డిజిటల్ విధానాలు ఉన్నప్పటికీ, మధ్యవర్తుల అవసరం ఎందుకు కొనసాగుతుందన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. అధికారుల పర్యవేక్షణ బలహీనంగా ఉంటే సాంకేతిక మార్పులు మాత్రమే అవినీతిని అడ్డుకోలేవని పరిస్థితులు సూచిస్తున్నాయి. ప్రజలకు పారదర్శక సేవలు అందించేందుకు కఠిన చర్యలు అవసరం.



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** దీనికి శాఖ ఉన్నతాధికారుల నిరంతర తనిఖీలు, బాధ్యతాయుత చర్యలు తోడైతే మార్పు సాధ్యమవుతుంది. ప్రజల నమ్మకం పెరగాలి. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని 7 ఆర్టీఏ కార్యాలయాల పరిధిలో 550 నుంచి 600 మంది వరకు ఏజెంట్లు పనిచేస్తున్నట్లు సమాచారం. ఒక్కో ఏజెంట్ రోజుకు 5 నుంచి 10 ఫైళ్లను కార్యాలయాలకు పంపుతున్నట్లు స్థానిక వర్గాలు చెబుతున్నాయి. ఒక్కో ఫైల్‌కు రూ.500 నుంచి రూ.800 వరకు పనిని బట్టి వసూలు చేస్తున్నారన్న ఆరోపణలు ఉన్నాయి. ఆర్టీఏ సేవలకు వచ్చే వారిలో 60 శాతం మంది నిరక్షరాస్యులు కావడం ఏజెంట్లకు అనుకూలంగా మారుతోంది. మిగిలిన 40 శాతం విద్యావంతులు కూడా ప్రక్రియలో ఇబ్బందులు వస్తాయన్న భయంతో పనులను మధ్యవర్తులకు అప్పగిస్తున్నట్లు తెలుస్తోంది. ఫలితంగా దళారుల వ్యవస్థకు స్థిరమైన ఆదాయం ఏర్పడుతోందని విమర్శలు ఉన్నాయి. ప్రభుత్వం గతంలో అలంపూర్, కృష్ణా ప్రాంతాల్లోని రవాణా చెక్‌పోస్టులను ఎత్తివేసింది. అవినీతిని తగ్గించేందుకు తీసుకున్న నిర్ణయాల తర్వాత కూడా కార్యాలయాల చుట్టూ ఏజెంట్ల ఉనికి కొనసాగడం అధికారుల పర్యవేక్షణపై సందేహాలను పెంచుతోంది. ఈ పరిస్థితికి శాశ్వత పరిష్కారం కావాలి. డ్రైవింగ్ లైసెన్స్, స్లాట్ బుకింగ్, డ్రైవింగ్ టెస్ట్, కొత్త వాహన రిజిస్ట్రేషన్, ఆర్సీ, లారీలు, బస్సుల ఫిట్‌నెస్ సేవలకు అనధికారిక రేట్లు ఉన్నాయన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఆన్‌లైన్‌లో స్లాట్లు అందుబాటులో లేకపోయినా బ్రోకర్ల ద్వారా వెంటనే అవకాశాలు లభిస్తున్నాయని కొందరు వాహనదారులు చెబుతున్నారు. ఒక్కో స్లాట్‌కు రూ.500 నుంచి రూ.800 వరకు అదనంగా వసూలు చేస్తున్నట్లు ఫిర్యాదులు ఉన్నాయి. డబ్బులు చెల్లించని వారి దరఖాస్తులను సర్వర్ సమస్య, పత్రాల లోపం, ఇతర కారణాలతో పెండింగ్‌లో పెడుతున్నారన్న

మిగతా 2లో..



## ఎకరా రూ. 264 కోట్లు!

హైదరాబాద్ రియల్ ఎస్టేట్‌లో కొత్త రికార్డు

- రాయదుర్గంలో ఎకరా భూమి రూ.264 కోట్లు
- 5.25 ఎకరాలకు రూ.1,386 కోట్ల ఆదాయం
- గత రికార్డు రూ.237 కోట్లు బద్దలు
- కనీస ధరపై 50.9 శాతం అధిక బిడ్
- ఐటీ కారిడార్‌లో భూమికి భారీ డిమాండ్
- ఆగస్టు 28న మరో 5.38 ఎకరాల వేలం

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగంలో రాయదుర్గం మరో సంచలనం సృష్టించింది. తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పొరేషన్ నిర్వహించిన ఈవేలంలో ఎకరా భూమి ధర రూ. 264 కోట్లకు చేరింది. మొత్తం 5.25 ఎకరాల ప్లాట్ విక్రయంతో ప్రభుత్వ సంస్థకు రూ. 1,386 కోట్ల ఆదాయం వచ్చింది. హైదరాబాద్ భూమి ధరల్లో ఇదే ఆల్ టైమ్ రికార్డుగా నిలిచింది. ఎకరాకు రూ. 175 కోట్ల కనీస ధరతో వేలం మొదలైంది. తుది బిడ్ ప్రారంభ ధర కంటే 50.9 శాతం అధికంగా నమోదైంది. దీంతో నగరంలో అత్యంత ఖరీదైన భూమి విక్రయంగా ఈ లావాదేవీ ప్రత్యేక గుర్తింపు పొందింది. ఐటీ రంగం విస్తరణతో పెరిగిన డిమాండ్, కీలక ప్రాంతాల్లో పరిమిత భూసేకరణ, భారీ పెట్టుబడుల ఆసక్తి ఈ ధరకు ప్రధాన కారణాలుగా కనిపిస్తున్నాయి. మార్కెట్ వర్గాల దృష్టిలో ఈ ధర హైదరాబాద్ పశ్చిమ కారిడార్‌పై ఉన్న పెట్టుబడి విశ్వాసానికి బలమైన సంకేతంగా భావిస్తున్నారు పెట్టుబడిదారులు కూడా. రాయదుర్గం పాన్‌మక్తాలోని సర్వే నంబర్ 83/1లో ఉన్న ప్లాట్ నంబర్ P1 కోసం శుక్రవారం ఈవేలం జరిగింది. గత మే నెలలో ఇదే కారిడార్‌లో నిర్వహించిన వేలంలో

మిగతా 3లో..

## రేఖ దాటిన సురేఖ

- సుష్మిత వ్యాఖ్యలతో కాంగ్రెస్‌లో కలకలం
- సురేఖ సమాధానంపై రేవంత్ వర్గం అసంతృప్తి
- 18 మంది ప్రజాప్రతినిధుల కీలక సమావేశం
- సురేఖపై చర్యలకు ఎమ్మెల్యేల డిమాండ్
- పరకాల టికెట్‌పై పెరుగుతున్న ఉత్కంఠ
- అధిష్టానం నిర్ణయంపై కాంగ్రెస్‌లో ఆసక్తి

02





సుష్మిత కామెంట్లపై
## మంత్రుల మౌనం..!

- మంత్రుల మౌనంపై కాంగ్రెస్‌లో చర్చ
- సుష్మిత వ్యాఖ్యలపై ఎమ్మెల్యేల ఆగ్రహం
- ఐదుగురు ఎమ్మెల్సీలు, 15 మంది ఎమ్మెల్యేల డిమాండ్
- పీసీసీ చర్యలపై నేతల్లో అసంతృప్తి
- సీఎంపై మంత్రుల విశ్వాసంపై ప్రశ్నలు
- రేవంత్ తిరిగొచ్చాక కీలక పరిణామాలపై ఉత్కంఠ

02

## రేవంతుకు బ్రేకులు వేసింది ఎవరు ?

- అమెరికా పర్యటనకు కేంద్రం అనుమతి నిరాకరణ
- ఆగస్టు 23న హైదరాబాద్‌కు రేవంత్ రాక
- రాజకీయ కోణంలో అనుమతి నిరాకరణపై సీఎంవో ప్రకటన
- హార్వర్డ్, ఎంఐటీ పర్యటనలకు బ్రేక్
- రాష్ట్ర పరిణామాలపై కొత్త ఊహాగానాలు
- అధికారులను అమెరికాకు పంపుతున్న తెలంగాణ ప్రభుత్వం




**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** రేవంత్ రెడ్డి విదేశీ పర్యటనలో అనూహ్య మలుపు చోటుచేసుకుంది. తెలంగాణ రైజింగ్ కార్యక్రమంలో భాగంగా బ్రిటన్, అమెరికా పర్యటనకు వెళ్లిన ముఖ్యమంత్రి, కేంద్రం నుంచి అమెరికా పర్యటనకు రాజకీయ అనుమతి రాకపోవడంతో లండన్ నుంచే తిరుగు ప్రయాణం చేయాల్సి వచ్చింది. ఆగస్టు 23న హైదరాబాద్ చేరుకోవాలని నిర్ణయించారు. వాస్తవానికి ఆగస్టు 30న అమెరికా నుంచి తిరిగి రావాల్సి ఉండగా, కేంద్ర నిర్ణయంతో షెడ్యూల్ మారింది. విదేశాంగ శాఖ రాజకీయ కోణంలో అనుమతి నిరాకరించినట్లు సీఎంవో వెల్లడించింది. బ్రిటన్ పర్యటనకు మాత్రం అనుమతి లభించింది. అమెరికా దశలో బోస్టన్, న్యూయార్క్ నగరాల్లో విద్యాసంస్థలు, పరిశ్రమల ప్రతినిధులతో సమావేశాలు, పెట్టుబడుల చర్చలు, విద్యా భాగస్వామ్యాలు,

మిగతా 3లో..

## తెలంగాణ విద్యార్థులకు అన్యాయం



- జీవో 150పై కవిత తీవ్ర ఆగ్రహం
- నాలుగేళ్ల చదువుతో స్థానికతపై అభ్యంతరం
- సుమారు 1,600 మెడికల్ సీట్లపై ఆందోళన
- తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలకు ప్రాధాన్యం
- ఏడేళ్ల చదువును స్థానికతకు ప్రాతిపదిక చేయాలి
- జీవో 150పై ప్రభుత్వం పునరాలోచించాలి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** తెలంగాణ ప్రభుత్వం తీసుకొచ్చిన జీవో 150పై తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం అనాలోచితంగా తీసుకున్న ఈ నిర్ణయం వల్ల నీట్ అభ్యర్థులు, వారి తల్లిదండ్రుల్లో గందరగోళం,

మిగతా 3లో..

## రేవంత్ కేసీఆర్ కంటే ప్రమాదకరం

- లండన్ పర్యటనపై అర్వింద్ ఫైర్
- అమెరికా అనుమతిపై కేంద్రాన్ని ప్రశ్న
- పాస్‌పోర్టు అంశంపై కీలక వ్యాఖ్యలు
- కాలేజీల ఫీజు బకాయిలపై ఆగ్రహం
- పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుపై విమర్శలు
- రేవంత్ పాలనపై తీవ్ర రాజకీయ దాడి

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అర్వింద్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రజల డబ్బులతో లండన్ పర్యటనకు వెళ్లిన సీఎం, అక్కడ ఎంఐఎం ఎమ్మెల్యే ఇంట్లో జరిగే పెళ్లికి హాజరుకావడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ప్రజా ధనాన్ని వ్యక్తిగత కార్యక్రమాలకు వినియోగించే హక్కు ముఖ్యమంత్రికి లేదన్నారు. అమెరికా పర్యటనకు కేంద్ర ప్రభుత్వం అనుమతి నిరాకరించిన విషయం కూడా సాధారణ పరిణామం కాదని వ్యాఖ్యానించారు. దీనిపై కేంద్ర విదేశీ మంత్రిత్వ శాఖ నుంచి

మిగతా 2లో..



# సుష్మిత కామెంట్లపై మంత్రుల మౌనం..!



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని లక్ష్యంగా చేసుకుని మంత్రి కొండా సురేఖ కుమార్తె సుష్మిత చేసిన తీవ్ర వ్యాఖ్యలు తెలంగాణ కాంగ్రెస్‌లో కొత్త చర్చకు తెర తీశాయి. ముఖ్యమంత్రిపై ప్రతిపక్ష నేతలు విమర్శలు చేసినప్పుడు రాజకీయంగా స్పందించే మంత్రులు, ఇప్పుడు సొంత పార్టీకి చెందిన వ్యక్తి పరుష వ్యాఖ్యలు చేసినా బహిరంగంగా ఖండించకపోవడం నేతలను ఆలోచనలో పడేసింది. మంత్రివర్గంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నవారు సీఎంను టీమ్ లీడర్‌గా సమర్థించాల్సిన సమయంలో మౌనం పాటించడం వెనుక కారణమేంటన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు నాయకత్వాన్ని కాపాడాల్సిన బాధ్యత మంత్రులపై ఉంటుందని ఎమ్మెల్యేలు చెబుతున్నారు. అయితే ఆ బాధ్యతను కింది స్థాయి నేతలు భుజాన వేసుకోవాల్సిన పరిస్థితి రావడం పార్టీలో అసంతృప్తికి కారణమైంది. సీఎం విదేశీ పర్యటన నుంచి తిరిగొచ్చిన తర్వాత ఈ వ్యవహారంపై ఎలాంటి నిర్ణయం తీసుకుంటారన్న ఆసక్తి పెరిగింది. ఈ మౌనం పార్టీ కార్యకర్తల్లో అయోమయాన్ని మరింతగా పెంచుతోంది. పార్టీలో అసహనాన్ని కూడా పెంచుతోంది. సుష్మిత వ్యాఖ్యలపై మంత్రులు స్పందించకపోవడంతో మహిళా నేతలు ముందుకు వచ్చారు. కాల్వ సుజాత, ఎర్రబెల్లి స్వర్ణ, ఇందిరాశోభన్ వంటి నేతలు గురువారం తీవ్రంగా స్పందించారు. ఆ తర్వాత ఐదుగురు ఎమ్మెల్సీలు, పదిహేను మంది ఎమ్మెల్యేలు సీఎల్పీ వేదికగా కొండా సురేఖపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రిని బహిరంగంగా విమర్శించిన సందర్భంలో మంత్రులు ముందుండి పార్టీ వైఖరిని స్పష్టం చేయాల్సిందని పలువురు అభిప్రాయపడ్డారు. మంత్రి పదవుల్లో కొనసాగుతూ ప్రభుత్వ అధినేతపై వస్తున్న ఆరోపణలను పట్టించుకోకపోవడం సరైన సంకేతం కాదని నేతలు అంటున్నారు. దీంతో మంత్రుల మధ్య సమన్వయం ఉందా, నాయకత్వంపై పూర్తి విశ్వాసం ఉందా అనే ప్రశ్నలు కూడా తెరపైకి వచ్చాయి. ఇప్పటివరకు ప్రతిపక్ష విమర్శలను రాజకీయ పోరాటంగా భావించిన కాంగ్రెస్ నేతలకు, సొంత శిబిరం నుంచే వస్తున్న మాటలు మరింత ఇబ్బందికరంగా మారాయి. ఈ పరిణామం పార్టీ అంతర్గత బలహీనతలను బయటపెడుతోందనే చర్చ సాగుతోంది. క్రమశిక్షణపై చర్చ పెరిగింది. ఈ పరిణామాన్ని బీఆర్ఎస్ కూడా రాజకీయంగా ఉపయోగించుకునే ప్రయత్నం చేస్తోంది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు కాంగ్రెస్‌లోని అంతర్గత విభేదాలకు ప్రతిపక్షం ఎంత ప్రాధాన్యం ఇస్తుందో చూపించాయి. ఇంతకాలం ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను రాజకీయ విమర్శలుగా కొట్టిపారేసిన అధికార పార్టీకి, ఇప్పుడు సొంత నేతల మాటలే సవాలుగా మారాయని బీఆర్ఎస్ ప్రచారం చేస్తోంది. అవినీతి ఆరోపణలు, పాత కాంగ్రెస్ కార్యకర్తలను పక్కన పెట్టడం, సంక్షేమ పథకాల అమలుపై అసంతృప్తి వంటి అంశాలను కూడా ప్రతిపక్షం ప్రస్తావిస్తోంది. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ గుర్తుచేయడం ద్వారా కాంగ్రెస్‌లో అసమ్మతి విస్తరిస్తోందన్న వాదనను బలపరచాలని చూస్తున్నారు. పార్టీకి ప్రభుత్వానికి మధ్య సమన్వయం తగ్గితే ఆ ప్రభావం ప్రజల్లో కనిపించే అవకాశం ఉందని కాంగ్రెస్ వర్గాల్లోనే కొందరు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంత్రుల మౌనం ఈ పరిస్థితికి మరింత రాజకీయ ప్రాధాన్యం తెచ్చిందని భావిస్తున్నారు. ఎన్నికల సమయంలో ఈ విభేదాలు నష్టం కలిగించవచ్చని నేతలు భావిస్తున్నారు. పార్టీ లైన్ దాటిన నేతలపై పీసీసీ సకాలంలో చర్యలు తీసుకోకపోవడమే ప్రస్తుత పరిస్థితికి కారణమని కొందరు ఎమ్మెల్యేలు అంటున్నారు. లక్ష్మణరేఖ దాటితే చర్యలు తప్పవని నాయకత్వం ప్రకటించినా, ఆచరణలో కఠినత కనిపించడం లేదన్న విమర్శలు వినిపిస్తున్నాయి. కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యవహారంలో షోకాజ్ నోటీసు ఇచ్చి వివరణ తీసుకున్న తర్వాత అవసరమైన చర్యలు తీసుకుని ఉంటే, ఇతర నేతలకు కూడా హెచ్చరికగా ఉండేదని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ఏం మాట్లాడినా వెంటనే చర్యలు ఉండవన్న భావన పెరగడం వల్లే కొందరు నేతలు స్వేచ్ఛగా వ్యాఖ్యలు చేస్తున్నారని వారు విశ్లేషిస్తున్నారు. ఏఐసీసీ నుంచి పీసీసీ వరకు పార్టీ క్రమశిక్షణను కట్టుదిట్టం చేయాల్సిన అవసరం ఉందని అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ముఖ్యంగా ముఖ్యమంత్రిపై వ్యక్తిగత వ్యాఖ్యలు వస్తే నాయకత్వం స్పష్టమైన వైఖరి తీసుకోవాలని నేతలు కోరుతున్నారు. లేకపోతే చిన్న విభేదాలు పెద్ద రాజకీయ సంక్షోభంగా మారే ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికైనా నాయకత్వం స్పందించాలనే డిమాండ్ బలపడుతోంది. ఇప్పుడు అసలు పరీక్ష కాంగ్రెస్ నాయకత్వానిదే. సుష్మిత వ్యాఖ్యలపై మంత్రులు ఎందుకు స్పందించలేదన్న ప్రశ్నకు పార్టీ అధిష్ఠానం సమాధానం కనుగొనాల్సి ఉంది. మంత్రివర్గంలో సమన్వయం పెంచడం, ముఖ్యమంత్రికి రాజకీయ రక్షణ కల్పించడం, పార్టీ క్రమశిక్షణను అమలు చేయడం తక్షణ అవసరాలుగా మారాయి. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు బహిరంగంగా స్పందించే పరిస్థితి రావడం నాయకత్వ వ్యవస్థపై ప్రశ్నలు రేకెత్తిస్తోంది. సీఎం తిరిగి వచ్చిన తర్వాత మంత్రులతో చర్చలు జరుగుతాయా, కొండా సురేఖ వ్యవహారంపై నిర్ణయం తీసుకుంటారా, పార్టీ లైన్ దాటిన ఇతర నేతలపై చర్యలు ఉంటాయా అన్నది కీలకంగా మారింది. కాంగ్రెస్ మరోసారి అధికారంలోకి రావాలంటే అంతర్గత విభేదాలను నియంత్రించాల్సిందే. నాయకత్వంపై విశ్వాసాన్ని బహిరంగంగా చూపించడం, విమర్శలకు సమన్వయంతో సమాధానం ఇవ్వడం అవసరం. లేకపోతే ప్రతిపక్షాలకు రాజకీయ ఆయుధం దొరికినట్లవుతుంది. సుష్మిత వ్యాఖ్యలు ఒక వ్యక్తిగత వివాదం కంటే, కాంగ్రెస్‌లోని నాయకత్వ సమన్వయానికి పెద్ద పరీక్షగా మారాయి. ఇదే గాంధీభవన్‌లో ప్రధాన చర్చగా మారింది.

## రాంనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షునిగా ఠాకూర్ శక్తి సింగ్

**ముషీరాబాద్ విశాల భారతి:** భారతీయ జనతా పార్టీ రాంనగర్ డివిజన్ బిజెపి అధ్యక్షులుగా ఠాకూర్ శక్తి సింగ్ నియమితులయ్యారు. క్రమశిక్షణ కార్యకర్తగా ఎదిగిన శక్తి సింగ్ బిజెపి, బీజేవైఎం లో కీలక పదవులు చేపట్టి భాగ్యనగర్ ఉత్సవ సమితిలో కూడా కొనసాగారు. బిజెపి ప్రకటించిన మేరకు రామ్ నగర్ డివిజన్ లోని బిజెపి నాయకులు కార్యకర్తలు శ్రేణులు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గురువారం రాత్రి రామ్ నగర్ లోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో శక్తి సింగ్ మాట్లాడుతూ డివిజన్ పరిధిలో బిజెపి పార్టీని మరింత బలోపేతం చేస్తామన్నారు. బిజెపి నాయకులు కార్యకర్తలు తో కలిసి ఐక్యంగా పార్టీ కోసం పని చేస్తూ రాబోయే జిహెచ్ఎంసి ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేస్తామని స్పష్టం చేశారు.



# పనిని బట్టి రేటు.. కాదంటే లేటు!



మొదటిపేజీ తరువాయి

ఆరోపణలు కూడా ఉన్నాయి. లైసెన్స్, ఆర్సీ కార్డులు పోస్టు ద్వారా ఇంటికి చేరాల్సి ఉండగా కొన్ని సందర్భాల్లో ఏజెంట్ల చేతికి చేరుతున్నాయని ఏసీబీ గుర్తించినట్లు సమాచారం. ఫైళ్లపై స్టార్ గుర్తులు, కోడ్ పదాలు రాసి పంపిస్తున్న ఘటనలు కూడా తనిఖీల్లో వెలుగుచూశాయి. ఇలాంటి సంకేతాలు ఉన్న ఫైళ్లకు వేగంగా పని జరుగుతోందన్న అనుమానాలు బలపడుతున్నాయి. సమాన సేవలు అందాలంటే దరఖాస్తులకు ట్రాకింగ్ వ్యవస్థ తప్పనిసరి. హైదరాబాద్‌లోని కొండాపూర్, నాగోల్, మేడ్చల్ ఆర్టీఏ కార్యాలయాల్లో ఏసీబీ ఏకకాలంలో నిర్వహించిన తనిఖీలు వ్యవస్థలోని అవకతవకలను వెలుగులోకి తెచ్చాయి. బ్రోకర్ల ప్రవేశాన్ని నియంత్రించేందుకు నో ఎంట్రీ ఫర్ బ్రోకర్స్ నిబంధన అమలు చేస్తున్నా, కార్యాలయాల పరిసరాల్లో ఏజెంట్ల కదలికలు పూర్తిగా ఆగలేదన్న విమర్శలు ఉన్నాయి. ప్రజలు నేరుగా సేవలు పొందేందుకు ప్రభుత్వం ప్రక్రియలను ఆన్‌లైన్ చేసింది. అయినప్పటికీ స్లాట్ పొందడం, పరీక్ష పూర్తి చేయడం, రిజిస్ట్రేషన్ వేగంగా చేయించడం వంటి అంశాల్లో మధ్యవర్తులపై ఆధారపడాల్సి వస్తోందని వాహనదారులు చెబుతున్నారు. ఏసీబీ దాడులు జరిగిన వెంటనే కొంతకాలం భయం కనిపించినా తర్వాత పాత పద్ధతులు తిరిగి కొనసాగుతున్నాయని విమర్శలు వినిపిస్తున్నాయి. ప్రతి కార్యాలయంలో సీసీటీవీ పర్యవేక్షణ, ఫైల్ కదలికపై డిజిటల్ రికార్డు, అధికారుల బాధ్యత నిర్ధారణ, ఫిర్యాదుల వేగవంతమైన పరిష్కారం ఉంటే అక్రమ వసూళ్లకు అడ్డుకట్ట వేయవచ్చు. సేవల ధరలు, సమయ పరిమితులు బహిరంగంగా ప్రదర్శించడం కూడా అవసరం. కఠిన చర్యలు అవసరం. ఆర్టీఏ వ్యవస్థలో పారదర్శకత పెంచడానికి ప్రభుత్వం తక్షణం కార్యాచరణ చేపట్టాల్సిన అవసరం ఉంది. ప్రతి సేవకు అధికారిక రుసుము, పూర్తి కావాల్సిన సమయం, అవసరమైన పత్రాల వివరాలు కార్యాలయాలతో పాటు ఆన్‌లైన్‌లో స్పష్టంగా కనిపించాలి. స్లాట్ కేటాయింపులో ప్రత్యేక పర్యవేక్షణ ఏర్పాటు చేసి మధ్యవర్తుల జోక్యానికి అవకాశం లేకుండా చేయాలి. దరఖాస్తుదారుడి మొబైల్‌కు ప్రతి దశలో సందేశం పంపితే ఫైల్ ఎక్కడ ఉందో ప్రజలకు తెలుస్తుంది. అధికారిక రుసుము మినహా ఒక్క రూపాయి అదనంగా అడిగినా ఫిర్యాదు చేయగల సులభమైన వ్యవస్థ అవసరం. ఏసీబీ తనిఖీలను ఆకస్మికంగా కొనసాగిస్తూ, అవినీతి ఆరోపణలు ఎదుర్కొనే సిబ్బందిపై విచారణ వేగవంతం చేయాలి. ఏజెంట్లకు కార్యాలయాల్లో ప్రవేశం లేకుండా నిబంధనలు కఠినంగా అమలు చేయాలి. సాంకేతిక సేవలు పెరగడం కాకుండా వాటి అమలు ప్రజలకు అందుబాటులో ఉండాలి. ఆర్టీఏ కార్యాలయాల్లో రేటు సంస్కృతికి ముగింపు పలికి, సామాన్య వాహనదారుడికి గౌరవప్రదమైన, వేగవంతమైన, పారదర్శక సేవలు అందుతాయి.

# 'రేఖ' దాటిన సురేఖ



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

తెలంగాణ కాంగ్రెస్‌లో కొండా కుటుంబం వివాదం రోజురోజుకూ ముదురుతోంది. మంత్రి కొండా సురేఖ కూతురు సుష్మిత చేసిన వ్యాఖ్యలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గంలో అసంతృప్తికి కారణమయ్యాయి. సీఎం, ఆయన సోదరుడు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీ వేం నరేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డిపై సుష్మిత చేసిన విమర్శలు పార్టీ అంతర్గతంగా చర్చకు దారితీశాయి. షోకాజ్ నోటీసుకు సురేఖ ఇచ్చిన సమాధానంలో కూతురు వ్యాఖ్యలు వ్యక్తిగతమని స్పష్టం చేశారు. అయితే వాటిని తప్పుబట్టకపోవడం, ఖండించకపోవడం రేవంత్ వర్గానికి ఆగ్రహం తెప్పించింది. దీంతో కొండా కుటుంబం వ్యవహారం ఇప్పుడు కీలక అంశంగా మారింది. గతంలో సురేఖ చేసిన వ్యాఖ్యలు పార్టీకి నష్టం కలిగించాయని నేతలు గుర్తుచేస్తున్నారు. పరిణామాలు పరకాల రాజకీయ భవిష్యత్తుపైనా ప్రభావం చూపే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ వివాదం పరిష్కారం కాకపోతే పార్టీలో వర్గపోరు మరింత బహిర్గతమయ్యే పరిస్థితి ఏర్పడింది. అధిష్ఠానం జోక్యం కోసం నేతలు ఎదురుచూస్తున్నారు. శుక్రవారం గాంధీభవన్‌లో సమావేశమైన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు కొండా సుష్మిత వ్యాఖ్యలపై తీవ్రంగా స్పందించారు. మొత్తం 18 మంది ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సుష్మిత వ్యాఖ్యలను తప్పుబడుతూ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కొందరు నేతలు చిన్నారెడ్డి, ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వ్యవహారాన్ని కూడా ప్రస్తావించారు. పార్టీకి నష్టం కలిగించే వ్యాఖ్యలు చేసే వారిపై క్రమశిక్షణ చర్యలు అవసరమని వారు అభిప్రాయపడ్డారు. ఎమ్మెల్యే వేముల వీరేశం సుష్మిత పార్టీ సభ్యురాలు కాకపోయినా, కాంగ్రెస్ ఎమ్మెల్యేపై తీవ్ర వ్యాఖ్యలు చేయడం సరికాదని అన్నారు. మరో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు సైతం సుష్మిత మాటలను సురేఖ రాజకీయ వైఖరికి ప్రతిబింబంగా చూస్తున్నట్లు చెప్పారు. కొండా సురేఖ వెనుక కొందరు నేతలు ఉన్నారన్న ఆరోపణలు కూడా వినిపించాయి. ఈ వ్యాఖ్యలతో వివాదం మరింత రాజకీయ రూపం దాల్చింది. సమావేశంలో వచ్చిన డిమాండ్లపై అధిష్ఠానం ఎలా స్పందిస్తుందన్నది ప్రధాన చర్చగా మారింది. పార్టీపై రాజకీయ ఒత్తిడి పెరుగుతోంది ఇప్పుడు. ఈ వివాదానికి పరకాల రాజకీయమే ప్రధాన నేపథ్యంగా కనిపిస్తోంది. కొండా సురేఖ, కొండా మురళి దంపతులకు ఒక్క కూతురైన సుష్మిత భవిష్యత్తులో పరకాల ఎమ్మెల్యేగా పోటీ చేస్తుందని మురళి గతంలో ప్రకటించారు. ఆ తరువాత పర్యటనలో సీఎం రేవంత్ రెడ్డి పరకాల నుంచి ప్రస్తుత ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మరోసారి పోటీ చేస్తారని ప్రకటించారు. ఈ పరిణామాల తరువాత సుష్మిత చేసిన వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో కలకలం రేపాయి. తన రాజకీయ భవిష్యత్తుకు అడ్డంకిగా భావిస్తున్న నిర్ణయాలపై ఆమె బహిరంగంగా స్పందించినట్లు కాంగ్రెస్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. అయితే ఆమె చేసిన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని చెప్పడం పరిస్థితిని మరింత క్లిష్టంగా మార్చింది. స్పందిస్తే ముఖ్యమంత్రికి సంబంధించిన చిట్టా విప్పుతానని సుష్మిత చేసిన ప్రకటన పార్టీలో ఆసక్తి పెంచింది. దీంతో వ్యక్తిగత విమర్శలుగా మొదలైన వ్యవహారం ఇప్పుడు పరకాల టికెట్, కుటుంబ రాజకీయ భవిష్యత్తు, కాంగ్రెస్ అంతర్గత సమీకరణాల అంశంగా మారింది. సుష్మిత వ్యాఖ్యలపై సురేఖ వైఖరి కూడా ఈ వివాదంలో కీలకంగా మారింది. షోకాజ్ నోటీసుకు ఇచ్చిన సమాధానంలో కూతురు వ్యాఖ్యలు తన వ్యక్తిగత అభిప్రాయాలని చెప్పిన సురేఖ, వాటిని బహిరంగంగా తప్పుబట్టలేదు. కనీసం దురదృష్టకరమని చెప్పి ఖండించకపోవడం రేవంత్ వర్గానికి అసంతృప్తిని పెంచింది. మరోవైపు కొండా మురళి ఈ వ్యవహారంపై ఇప్పటివరకు స్పందించలేదు. కుటుంబ మౌనం సుష్మితకు పరోక్ష మద్దతుగా కనిపిస్తోందన్న అభిప్రాయాలు కాంగ్రెస్‌లో వినిపిస్తున్నాయి. సురేఖను మంత్రి పదవి నుంచి తప్పించాలన్న డిమాండ్ వస్తుందా అన్నది ఆసక్తికరంగా మారింది. బీసీ మహిళగా ఉన్న సురేఖపై అధిష్ఠానం కఠిన నిర్ణయం తీసుకుంటుందా, లేక మరోసారి రాజీ ప్రయత్నం చేస్తుందా అన్నది ఇప్పుడు కీలక ప్రశ్న. గతంలో వివాదాలను చర్చల ద్వారా సర్దుబాటు చేసిన పార్టీ నాయకత్వం, ఈసారి కూడా అదే మార్గాన్ని ఎంచుకుంటుందా అన్నది చూడాలి మరి. సురేఖపై చర్యకు ఎమ్మెల్యేల ఒత్తిడి పెరిగితే అధిష్ఠానం నిర్ణయం మరింత ప్రాధాన్యం సంతరించుకుంటుంది. గాంధీభవన్ సమావేశం తరువాత కొండా కుటుంబం నుంచి వచ్చే స్పందనపై కాంగ్రెస్ శ్రేణుల్లో ఉత్కంఠ నెలకొంది. సుష్మిత మరోసారి ఘాటుగా స్పందిస్తే వివాదం కొత్త మలుపు తిరిగే అవకాశం ఉంది. ఆమె వెనక్కి తగ్గితే ప్రస్తుత ఉద్రిక్తత కొంత తగ్గవచ్చు. అయితే ఇప్పటివరకు తన వ్యాఖ్యలకు కట్టుబడి ఉన్నానని చెప్పిన నేపథ్యంలో రాజీ అవకాశాలు పరిమితంగానే కనిపిస్తున్నాయి. రేవంత్ వర్గం కూడా ఈ అంశాన్ని క్రమశిక్షణ పరంగా చూడాలా, రాజకీయ సమన్వయంతో పరిష్కరించాలా అన్న దానిపై నిర్ణయం తీసుకోవాల్సి ఉంటుంది. కాంగ్రెస్‌లో మంత్రులు, ఎమ్మెల్యేలు బహిరంగంగా పరస్పరం విమర్శించుకోవడం పార్టీ ప్రతిష్ఠపై ప్రభావం చూపే ప్రమాదం ఉంది. ముఖ్యంగా స్థానిక సంస్థల ఎన్నికల సమయంలో ఇలాంటి విభేదాలు కేడర్‌పై ప్రభావం చూపవచ్చు. పరకాల నియోజకవర్గంలో రాజకీయ సమీకరణాలు మారితే ఈ వివాదం మరింత పెద్దదిగా మారే అవకాశం ఉంది. అందుకే అధిష్ఠానం త్వరగా జోక్యం చేసుకుని స్పష్టమైన నిర్ణయం తీసుకోవాలని పార్టీ శ్రేణులు కోరుకుంటున్నాయి. సురేఖ పదవి, సుష్మిత రాజకీయ భవిష్యత్తు, రేవూరి స్థానం వంటి అంశాలపై నిర్ణయమే తదుపరి పరిణామాలకు దిశానిర్దేశం చేయనుంది.

## చేగుంట–మెదక్ రోడ్డులో రోబ్ నిర్మాణ పనులు



**విశాలభారతి, మెదక్ :** చేగుంట గాంధీ చౌక్ నుంచి మెదక్ వెళ్లే ప్రధాన రహదారిపై రైల్వే ఓవర్ బ్రిడ్జి (రోబ్) నిర్మాణ పనులు ఆగస్టు 23 అర్ధరాత్రి 12 గంటల నుంచి ప్రారంభం కానున్నాయని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ తెలిపారు. నిర్మాణ పనుల నేపథ్యంలో చేగుంట-మెదక్ మార్గంలోని LC No.228T వద్ద రాకపోకలను పనులు పూర్తయ్యే వరకు తాత్కాలికంగా నిలిపివేయనున్నట్లు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. వాహనదారులు ఇబ్బందులకు గురికాకుండా పోలీసు శాఖ సూచించిన ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ద్విచక్ర, త్రిచక్ర వాహనాలు LC గేటు వద్ద ఉన్న సీసీ రోడ్డు నుంచి పాత నేషనల్ హైవే, చేగుంట పట్టణ సరిహద్దులోని ప్రస్తుత RUB వద్ద బస్‌స్టాప్ ఎదురుగా ఉన్న వెంచర్ మీదుగా ప్రయాణించాలని తెలిపారు. కార్లు, బస్సులు, డీసీఎం వ్యాన్లు, ఇతర వాహనాలు నార్సింగి నుంచి మిర్జాపల్లి మీదుగా శంకరంపేట (ఆర్) డబుల్ రోడ్డు మార్గాన్ని వినియోగించాలని సూచించారు. ట్రక్కులు, భారీ వాహనాలు రామాయంపేట లేదా నర్సాపూర్ మార్గాల ద్వారా వెళ్లాలని పేర్కొన్నారు. మాసాయిపేట నుంచి మెదక్ వైపు వెళ్లే వాహనాలు శంకరంపేట (ఆర్)-ధర్పల్లి రోడ్డు మార్గాన్ని వినియోగించాలని తెలిపారు. తూప్రాన్ నుంచి మెదక్ ప్రయాణించే వాహనాలు వెల్దుర్తి-ఉప్పులింగాపూర్-గవ్వలపల్లి మార్గం ద్వారా వెళ్లాలని సూచించారు.

# భూ సమస్యలకు చెక్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

జగిత్యాల జిల్లాలో భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూ రీసర్వేను వేగంగా పూర్తి చేయాలని నిర్ణయించింది. ఏడాదిన్నరలోపు వ్యవసాయ భూములతో పాటు ఆబాది ఆస్తుల రీసర్వే పూర్తి చేస్తామని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శుక్రవారం జగిత్యాల పట్టణంలోని పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో మంత్రి మాట్లాడారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, సంక్షేమ పథకాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని వివరించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి కులం, మతం, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ ఇల్లు అందించడమే ప్రభుత్వ ఉద్దేశమని స్పష్టం చేశారు. భూ రికార్డుల ఆధారంగా హక్కుదారులను గుర్తించి వివాదాలకు అవకాశం లేకుండా సరిహద్దులు నిర్ధారిస్తామని చెప్పారు. గ్రామస్థాయిలో సమస్యలను నమోదు చేసి పరిష్కరించే విధంగా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. త్వరలోనే పూర్తిచేస్తాం త్వరగా. రాష్ట్రంలో తొలి దశలో ప్రతి జిల్లాలో 70 గ్రామాలను ఎంపిక చేసి భూ రీసర్వే నిర్వహిస్తున్నట్లు మంత్రి తెలిపారు. జగిత్యాల జిల్లాలో ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రక్రియ కొనసాగుతోందన్నారు. రీసర్వే పూర్తయ్యాక అర్హులైన రైతులందరికీ పట్టాదారు పాస్ పుస్తకాలు అందించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. నకిలీ పాస్ పుస్తకాలను గుర్తించి రద్దు చేస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో రైతుబంధు ప్రయోజనాలు పొందేందుకు అర్హత లేని కొందరికి నకిలీ పాస్ పుస్తకాల ఆధారంగా లబ్ధి చేకూరిన పరిస్థితులు ఉన్నాయని పేర్కొన్నారు. రీసర్వే ద్వారా భూముల హక్కులను స్పష్టంగా నమోదు చేసి నిజమైన రైతుల హక్కులను కాపాడతామని తెలిపారు. భవిష్యత్తులో భూ వివాదాలు తగ్గేలా సమగ్ర రికార్డులు సిద్ధం చేస్తామని చెప్పారు. రెవెన్యూ వ్యవస్థలో పారదర్శకత పెంచేందుకు ఆధునిక సాంకేతికతను వినియోగిస్తామని మంత్రి వెల్లడించారు. భూముల కొలతలు, సరిహద్దుల వివరాలు, యాజమాన్య హక్కులను సమగ్రంగా నమోదు చేయడం ద్వారా రికార్డులపై ప్రజలకు నమ్మకం పెరుగుతుందని అన్నారు. రైతులు రీసర్వే ప్రక్రియలో అధికారులకు సహకరించాలని మంత్రి కోరారు. నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో గత ప్రభుత్వం మౌలిక వసతుల కల్పనపై నిర్లక్ష్యం చేసిందని పొంగులేటి విమర్శించారు. ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలి దశలో రూ.32 కోట్లతో తాగునీరు, డ్రైనేజీ, విద్యుత్ వంటి సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. రెండో దశలో పాఠశాల ఏర్పాటుకు త్వరలో నిధులు విడుదల చేస్తామని వెల్లడించారు. కాలనీలో రేషన్ దుకాణం ఏర్పాటు చేయాలని, బస్సు సౌకర్యం కల్పించాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. పోలీస్ స్టేషన్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. 2008లో పునాది వేసిన కాలనీలో 18 సంవత్సరాల తర్వాత అవసరమైన సౌకర్యాలతో ఇళ్లను అందించగలిగామని పేర్కొన్నారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు రూ.72 కోట్లు మంజూరు చేశారని తెలిపారు. తాగునీరు, డ్రైనేజీ వంటి మౌలిక వసతులకు ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందన్నారు. కాలనీ అభివృద్ధి పనులను పూర్తి చేసి ప్రజలకు మెరుగైన జీవన వసతులు కల్పిస్తామని మంత్రి చెప్పారు. పాఠశాల, రేషన్ దుకాణం ఏర్పాటుతో స్థానికుల ఇబ్బందులు తగ్గుతాయని తెలిపారు. జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మాట్లాడుతూ నూకలపల్లి 2బీహెచ్‌కే కాలనీలో తాగునీరు, విద్యుత్ సౌకర్యాల కోసం రూ.18 కోట్లు మంజూరైనట్లు తెలిపారు. కాలనీలో రహదారులు, చర్చ్, ఆలయం, మసీదు, రేషన్ దుకాణం వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయాలని మంత్రిని కోరారు. నూకలపల్లి కాలనీని మున్సిపాలిటీలో విలీనం చేసేందుకు చర్యలు తీసుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. టీఆర్ నగర్, నూకలపల్లిని జగిత్యాల పట్టణంలో విలీనం చేయాలని విజ్ఞప్తి చేశారు. జిల్లాలో సుమారు 100 మంది సీనియర్ జర్నలిస్టుల కోసం జర్నలిస్టు కాలనీ ఏర్పాటు చేయాలని, భీంపూర్ నూతన మండలానికి తహసీల్దార్ కార్యాలయం మంజూరు చేయాలని కోరారు. రాయికల్ మున్సిపాలిటీకి సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం, జగిత్యాల పట్టణ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, లబ్ధిదారులు పాల్గొన్నారు. ధర్మపురి ప్రజల కోరికలపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. జిల్లాలో పరిపాలనా సౌకర్యాలు పెంచేందుకు ప్రతిపాదనలను పరిశీలించాలని అధికారులకు సూచించారు. ప్రజల అభ్యర్థనలను కూడా పరిగణనలోకి తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమం ముగింపులో చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు మృతి చెందిన ఇద్దరు చిన్నారుల కుటుంబ సభ్యులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రూ.5 లక్షల చొప్పున పరిహారం అందజేశారు. అనంతరం 12 మంది లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి పట్టాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్, చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, సీసీఎల్ఏ కమిషనర్ లోకేష్ కుమార్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు, హౌసింగ్ ఎండీ గౌతమ్, వెలమ సంక్షేమ సంఘం కార్పొరేషన్ చైర్మన్ జువ్వాడ నరసింగరావు, జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో పాత ట్రాక్టర్ కారణంగా అర్హులు నష్టపోకుండా నిబంధనల్లో సడలింపు ఇవ్వాలని మంత్రి అడ్లూరి కోరారు. ధర్మపురి రెవెన్యూ డివిజన్, సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ఏర్పాటుపై కూడా విజ్ఞప్తులు వచ్చాయి. ప్రజలకు భూ హక్కులు, గృహ వసతి, మౌలిక సదుపాయాలు అందేలా ప్రభుత్వం సమగ్ర చర్యలు కొనసాగిస్తుందని మంత్రి చెప్పారు.

# రేవంత్ కేసీఆర్ కంటే ప్రమాదకరం

ఇప్పటివరకు స్పష్టమైన వివరణ రాలేదన్నారు. దేశంలోని ఇతర ముఖ్యమంత్రులు అమెరికా పర్యటనలకు వెళ్లిన సందర్భాల్లో ఇలాంటి పరిస్థితి కనిపించలేదని పేర్కొన్నారు. రేవంత్ వ్యవహారశైలిపై అనుమానాలు కలుగుతున్నాయని అర్వింద్ చెప్పారు. విదేశీ పర్యటనకు వెళ్లేందుకు కోర్టు అనుమతి కోసం ప్రాధేయపడాల్సిన స్థితి సీఎంకు రావడం రాజకీయంగా చర్చనీయాంశమని ఎద్దేవా చేశారు. ఈ విమర్శలపై అధికార పక్షం స్పందన ఎలా ఉంటుందో చూడాలి. ప్రజల్లో చర్చకు దారి తీసింది ఇప్పుడు. రేవంత్ రెడ్డి విదేశీ పర్యటన విషయంలో మరో అంశాన్ని కూడా అర్వింద్ ప్రస్తావించారు. ముఖ్యమంత్రి పాస్‌పోర్టును ఏసీబీ కోర్టు రెండు వారాల క్రితమే ఇచ్చిందని చెప్పారు. ఇలాంటి పరిస్థితుల్లో విదేశాలకు వెళ్లాల్సి రావడం పలు ప్రశ్నలకు దారితీస్తోందన్నారు. అమెరికా పర్యటనకు అనుమతి ఎందుకు నిరాకరించారో కేంద్రం వెల్లడించాల్సిన అవసరం ఉందని కోరారు. సాధారణంగా ముఖ్యమంత్రి విదేశీ పర్యటనకు వెళ్లేటప్పుడు కేంద్ర స్థాయిలో అవసరమైన ప్రక్రియ పూర్తవుతుందని, ఇక్కడ మాత్రం అనుమతి రాకపోవడం వెనుక కారణం ఏమిటో ప్రజలకు తెలియాలని అన్నారు. రేవంత్‌పై తమకు ఉన్న రాజకీయ అనుమానాలు ఈ పరిణామాలతో మరింత బలపడుతున్నాయని పేర్కొన్నారు. ప్రజాధనం ఖర్చు, విదేశీ పర్యటనలు, న్యాయస్థాన అనుమతులు వంటి అంశాలపై ప్రభుత్వం పారదర్శకంగా వివరాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి పదవిలో ఉన్న వ్యక్తి ప్రతి చర్యకు ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందని అర్వింద్ స్పష్టం చేశారు. ఈ అంశంపై రాజకీయ చర్చ కొనసాగుతోంది. తెలంగాణలో కాలేజీలకు ప్రభుత్వం ఫీజు బకాయిలు చెల్లించకపోవడంతో విద్యాసంస్థలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అర్వింద్ ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు అందకపోవడంతో యాజమాన్యాలు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని చెప్పారు. ఇంజినీరింగ్ విద్యార్థులను క్రిమినల్ వేస్ట్ అంటూ అవమానించిన ప్రభుత్వం, ఇప్పుడు పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును అంధకారంలోకి నెట్టేలా కొత్త స్కీమ్ తీసుకొచ్చిందని మండిపడ్డారు. విద్యార్థుల చదువుకు భరోసా కల్పించాల్సిన ప్రభుత్వం, విధానాల పేరుతో అనిశ్చితి సృష్టిస్తోందని విమర్శించారు. కాలేజీలకు రావాల్సిన బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఫీజు సమస్య కారణంగా విద్యార్థుల చదువు మధ్యలో ఆగిపోకూడదని సూచించారు. సాంకేతిక విద్యకు ప్రాధాన్యం ఇస్తామని చెప్పే పాలకులు, ఆ రంగంలోని సంస్థలకు నిధులు ఇవ్వకపోతే యువత భవిష్యత్తు దెబ్బతింటుందని హెచ్చరించారు. ప్రభుత్వ నిర్ణయాలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో ఆందోళన పెరుగుతోందని అర్వింద్ పేర్కొన్నారు. ఈ పరిస్థితిపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాలు కోరుతున్నాయి. ప్రభుత్వం చర్యలు వేగవంతం చేయాలి. కేసీఆర్ పాలన కంటే రేవంత్ రెడ్డి పాలన మరింత ప్రమాదకరమని తాను గతంలోనే చెప్పానని అర్వింద్ గుర్తుచేశారు. ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు తన మాటలకు బలం చేకూరుస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రిపై సొంత పార్టీలోనే అసంతృప్తి పెరుగుతోందని, సగం మంది మంత్రులు, ఎంతో మంది



ఎంపీలు రేవంత్‌ను తిడుతున్నారని సంచలన వ్యాఖ్యలు చేశారు. వారెవరో తనకు తెలుసని చెప్పారు. ప్రభుత్వంలో అంతర్గత విభేదాలు బయటకు వస్తున్నా పార్టీ నాయకత్వం వాటిని నియంత్రించలేకపోతోందని విమర్శించారు. ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాల్సిన సమయంలో అధికార పార్టీ నేతలు పరస్పర విమర్శల్లో మునిగిపోయారని అన్నారు. ముఖ్యమంత్రి నాయకత్వంపై పార్టీ శ్రేణుల్లో విశ్వాసం తగ్గుతోందన్న భావన కనిపిస్తోందని వ్యాఖ్యానించారు. పాలనలో స్థిరత్వం లేకపోతే అభివృద్ధి కార్యక్రమాలు ప్రభావితమవుతాయని హెచ్చరించారు.



# పేరుకు మాత్రమే ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీలు

- ఐటీడీఏలు ప్రాణం లేని దేహాలుగా మారాయి
- ఐటీడీఏ వ్యవస్థను బలోపేతం చేయాలి
- ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనమ్ శ్రీనివాస్ డిమాండ్

**పాల్వంచ:విశాలభారతి**

పేరుకు మాత్రమే ఇంటిగ్రేటెడ్ ట్రైబల్ డెవలప్మెంట్ ఏజెన్సీలు ఉన్నాయని ఐటీడీఏలు ప్రాణం లేని దేహాలుగా మారాయని.తెలంగాణ రాష్ట్రంలో ఆదివాసీల రక్షణ, అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన ఐటీడీఏలను ప్రభుత్వం పూర్తిగా విస్మరిస్తోందని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూనం శ్రీనివాస్ ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు కల్లూరు జయ బాబు అన్నారు. ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో శుక్రవారం పాల్వంచలోని కొమరం భీమ్ హాల్‌లో ఉమ్మడి ఖమ్మం జిల్లా స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆదివాసీల హక్కులు, చట్టాలు, రిజర్వేషన్ల పరిరక్షణలో ఐటీడీఏలు కీలక పాత్ర పోషించాల్సి ఉండగా, వాటి పరిపాలనా అధికారాలను కలెక్టర్ కార్యాలయాల పరిధిలోకి తీసుకెళ్లడం వల్ల ఐటీడీఏలు "ప్రాణం లేని దేహాలుగా" మారాయని విమర్శించారు. పేరుకు మాత్రమే ఐటీడీఏలు కొనసాగుతున్నాయని, ఏజెన్సీ ప్రాంతాల్లో పరిపాలనపై ఐటీడీఏ పీఓలకు పూర్తి స్థాయి నియంత్రణ లేకపోవడం వల్ల ఆదివాసీల హక్కులకు రక్షణ కరువవుతోందని అన్నారు. ఏజెన్సీ ప్రాంతంలోని అన్ని శాఖల నియామకాలు ఐటీడీఏల ద్వారానే జరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఐటీడీఏలకు పూర్తి స్థాయి పరిపాలనా అధికారాలు కల్పిస్తేనే ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల చట్టాలు, హక్కులు, రిజర్వేషన్లకు సమర్థవంతమైన రక్షణ లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఐటీడీఏ వ్యవస్థను బలోపేతం చేయాలని కోరారు. ఆదివాసీల హక్కుల పరిరక్షణ కోసం త్వరలో రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని నిర్మిస్తామని, హక్కులకు రక్షణ కల్పించే వరకు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో పోరాటం కొనసాగుతుందని నాయకులు స్పష్టం చేశారు.ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సోయం కామరాజు, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఈసాల సురేష్, రాష్ట్ర కార్యదర్శి సనప విష్ణుతో పాటు జిల్లా ప్రతినిధులు, ఆదివాసి టీచర్స్ అసోసియేషన్ ప్రతినిధులు, పలువురు ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.

# మన షావుకారు ఇక లేరు

- 94 ఏళ్ల వయసులో షావుకారు జానకి కన్నుమూత
- ఏడు దశాబ్దాలకు పైగా సాగిన సుదీర్ఘ సినీ ప్రయాణం
- తెలుగు, తమిళం సహా ఐదు భాషల్లో నటన
- సంసారం ఒక చదరంగం'లో చిలకమ్మగా ప్రత్యేక గుర్తింపు
- 2022లో పద్మశ్రీ పురస్కారంతో గౌరవం
- శ్రీదేవి సినీ ప్రవేశానికి జానకి కీలక కారణం



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:**

దక్షిణాది చిత్రసీమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న సీనియర్ నటి షావుకారు జానకి కన్నుమూశారు. చెన్నైలో 94 ఏళ్ల వయసులో ఆమె తుదిశ్వాస విడిచారు. కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న జానకి, ఆరోగ్యం క్షీణించడంతో ఇటీవల ఆసుపత్రిలో చికిత్స పొందారు. 1949లో సినిమాల్లోకి వచ్చిన ఆమె, ఏడు దశాబ్దాలకు పైగా నటిగా కొనసాగారు. తెలుగు, తమిళం, కన్నడ, మలయాళం, హిందీ చిత్రాల్లో విభిన్న పాత్రలు పోషించి ప్రేక్షకుల మనసుల్లో ముద్ర వేశారు. 'షావుకారు' చిత్రంతో వెండితెరకు పరిచయమైన ఆమె, ఆ సినిమా పేరునే తన ఇంటిపేరుగా మార్చుకున్నారు. కథానాయికగా మొదలై, క్యారెక్టర్ ఆర్టిస్టుగా, తల్లి పాత్రల్లోనూ అద్భుతమైన నటనతో ప్రత్యేక గుర్తింపు పొందారు. తరాలు మారినా తన ప్రాధాన్యాన్ని నిలబెట్టుకున్న అరుదైన కళాకారిణిగా జానకి చరిత్రలో నిలిచారు. ఆమె నటనలో కనిపించిన నిగూఢ భావాలు, హాస్యం, విషాదం, కుటుంబ బంధాల ప్రతిబింబాలు ప్రేక్షకులను ఎన్నో దశాబ్దాల పాటు ఆకట్టుకున్నాయి. ఇదే చిరస్మరణీయ వారసత్వం. షావుకారు జానకి సినీ ప్రస్థానంలో ఎన్నో విజయవంతమైన చిత్రాలు ఉన్నాయి. 'రోజులు మారాయి', 'కన్యాశుల్కం', 'డాక్టర్ చక్రవర్తి', 'తాయారమ్మ బంగారయ్య', 'సంసారం ఒక చదరంగం' వంటి సినిమాల్లో ఆమె నటన ప్రేక్షకులను ఆకట్టుకుంది. ముఖ్యంగా 'సంసారం ఒక చదరంగం'లో చిలకమ్మ పాత్ర జానకి నటనా ప్రతిభకు నిదర్శనం. ఏ పాత్రలో కనిపించినా సహజత్వం, భావోద్వేగం, సంభాషణలో స్పష్టతతో ఆమె ప్రత్యేకత చాటుకున్నారు. తమిళ చిత్రసీమలో దర్శకుడు కె. బాలచందర్‌తో కలిసి పదమూడు సినిమాలు చేశారు. కన్నడలో అగ్రనటుడు రాజ్‌కుమార్‌తో పలు చిత్రాల్లో నటించారు. 'మహిషాసుర మర్దిని'లో కథానాయికగా కనిపించిన ఆమె, రాజ్‌కుమార్ చివరి చిత్రంలో తల్లిగా కనిపించడం విశేషం. 'కన్యారత్న'లో ఆయనకు చెల్లెలి పాత్ర పోషించారు. తెలుగులో తొలి ఈస్ట్‌మన్ కలర్ చిత్రంగా గుర్తింపు పొందిన 'రాజమలయ సింహం'లోనూ కథానాయికగా మెప్పించారు. ఈ చిత్రాలతో ఆమె దక్షిణాది ప్రేక్షకులలో అభిమానాన్ని సంపాదించారు. తెరపై కనిపించిన ప్రతిసారి పాత్రకు కొత్త జీవం పోశారు. జానకి కెరీర్‌లో ఆసక్తికరమైన సంఘటనలు ఎన్నో ఉన్నాయి. అక్కినేని నాగేశ్వరరావు కెరీర్‌లో మైలురాయిగా నిలిచిన 'దేవదాసు' చిత్రానికి తొలుత జానకినే కథానాయికగా ఎంపిక చేశారు. ఆమె రిహార్సల్స్‌లో కూడా పాల్గొన్నారు. షూటింగ్ ప్రారంభానికి ముందు ఎలాంటి కారణం చెప్పకుండా ఆమెను తప్పించి, ఆ స్థానంలో సావిత్రిని తీసుకున్నారని జానకి ఒక ఇంటర్వ్యూలో గుర్తుచేసుకున్నారు. సినీ రంగంలో ప్రయాణం మాత్రం అక్కడితో ఆగలేదు. నాయికగా వచ్చిన అవకాశాలను దాటి, బలమైన పాత్రలను స్వీకరించి నటనా పరిధిని విస్తరించారు. వయసు పెరిగినా పాత్రల ఎంపికలో వెనుకడుగు వేయలేదు. తెలుగు, తమిళ ప్రేక్షకులతో పాటు ఇతర దక్షిణాది ప్రేక్షకులకు కూడా ఆమె పరిచిత ముఖంగా మారారు. 2023 వరకు సినిమాల్లో కొనసాగడం ఆమె కళాప్రేమకు నిదర్శనం. కేంద్ర ప్రభుత్వం భారతీయ సినీ రంగానికి ఆమె చేసిన సేవలను గుర్తించి 2022లో పద్మశ్రీ పురస్కారంతో గౌరవించింది. ఈ గౌరవం ఆమె సుదీర్ఘ ప్రయాణానికి సముచిత గుర్తింపుగా నిలిచింది. షావుకారు జానకి కుటుంబానికి కూడా సినీ రంగంతో అనుబంధం ఉంది. ఆమె చెల్లెలు కృష్ణకుమారి దక్షిణాదిలో అగ్ర కథానాయికగా గుర్తింపు పొందారు. మనవరాలు వైష్ణవి కూడా హీరోయిన్‌గా, క్యారెక్టర్ ఆర్టిస్టుగా పలు సినిమాల్లో నటించారు. మరో విశేషం ఏమిటంటే, బాలనటిగా శ్రీదేవి సినీ రంగ ప్రవేశానికి జానకి కారణమయ్యారు. వాహిని స్టూడియోలో సినిమా షూటింగ్ చూడటానికి ఆరేళ్ల శ్రీదేవి వచ్చినప్పుడు, బాలమురుగన్ పాత్ర కోసం బాలనటిని వెతుకుతున్న విషయం జానకికి తెలిసింది. వెంటనే శ్రీదేవిని చిత్రబృందానికి పరిచయం చేశారు. లుక్ టెస్ట్ అనంతరం ఆమెను ఆ పాత్రకు ఎంపిక చేశారు. అలా భారతీయ సినిమా చరిత్రలో గొప్ప నటిగా ఎదిగిన శ్రీదేవి తొలి అడుగులకు జానకి సహకారం అందించారు. ఈ సంఘటన జానకి వ్యక్తిత్వంలోని సహృదయతను చూపిస్తుంది. తనకు వచ్చిన అవకాశాలతో మాత్రమే కాకుండా, ఇతర ప్రతిభావంతులకు మార్గం చూపిన వ్యక్తిగా కూడా ఆమె గుర్తుంటారు. సినీ కుటుంబంలో ఆమె వారసత్వం నిలిచింది. సేవలు చిరస్మరణీయం. ఒక తరం నటిగా ప్రయాణం ప్రారంభించి, తర్వాతి తరాల ప్రేక్షకులను ఆకట్టుకున్న షావుకారు జానకి మరణం దక్షిణాది చిత్రసీమకు లోటుగా మారింది. నాయికగా వెలుగొందిన కాలం నుంచి తల్లి పాత్రలు, బలమైన క్యారెక్టర్ పాత్రల వరకు ఆమె చేసిన ప్రయాణం అసాధారణం. భాష మారినా, పాత్ర స్వభావం మారినా, నటనలో సహజత్వాన్ని కోల్పోకుండా ప్రేక్షకులకు చేరువయ్యారు. తెరపై కనిపించిన ప్రతి పాత్రకు తనదైన ముద్రను జోడించారు. అందుకే ఆమె పేరు దక్షిణాది సినిమా చరిత్రలో నిలిచింది. జానకి లాంటి నటీమణులు అరుదు. సుదీర్ఘ ప్రయాణం, విభిన్న పాత్రలు, గుర్తుండిపోయే నటన ఆమె వారసత్వాన్ని చిరస్థాయిగా నిలబెడతాయి. పద్మశ్రీ గౌరవం సేవలకు ప్రతీకగా మిగిలిపోతుంది. జానకి ఇక తెరపై కనిపించకపోయినా, ఆమె పోషించిన పాత్రలు, పలికించిన సంభాషణలు, చూపించిన భావాలు ప్రేక్షకుల జ్ఞాపకాల్లో నిలిచి ఉంటాయి. సినీ ప్రపంచం ఒక మహానటిని కోల్పోయింది. భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా, అభిమానులు కన్నీటి నివాళి అర్పిస్తున్నారు.

# వారాహి కటౌట్లతో రాకపోకలకు ఆటంకం.. ప్రమాదాల ముప్పు

- ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు వారాహి మాల్ ప్రచార హోర్డింగుల హడావుడి
- రోడ్డు ఇరువైపులా ఏర్పాటు చేసిన కటౌట్లతో రాకపోకలకు ఆటంకం.. ప్రమాదాల ముప్పు
- ఎంఎంసీ అనుమతులు తీసుకున్నారా అంటూ స్థానికులు, సామాజికవేత్తల ప్రశ్న
- 22న ప్రారంభోత్సవం.. సినీ తారల రాకతో ట్రాఫిక్‌పై మరింత ఆందోళన







**ఎల్బీనగర్ విశాల భారతి :**

ఎల్బీనగర్ నియోజకవర్గం, వనస్థలిపురం పనామా గోడౌన్ బస్‌స్టాప్ వద్ద ఈనెల 22న ప్రారంభోత్సవానికి సిద్ధమవుతున్న వారాహి సిల్క్స్ అండ్ సిల్వర్ జ్యువెలరీ మాల్ ప్రచార కటౌట్లు, హోర్డింగుల ఏర్పాటుపై స్థానికుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి. మాల్ ప్రారంభోత్సవం ప్రచారంలో భాగంగా ఎల్బీనగర్ నుంచి హయత్‌నగర్ వరకు ప్రధాన రహదారికి ఇరువైపులా పెద్దఎత్తున కటౌట్లు, ప్రచార హోర్డింగులు ఏర్పాటు చేయడం చర్చనీయాంశంగా మారింది. ప్రధాన రహదారిపై ఇప్పటికే భారీ వాహన రద్దీ కొనసాగుతున్న నేపథ్యంలో, రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన భారీ కటౌట్లు వాహనదారుల దృష్టిని మరల్చే అవకాశం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ముఖ్యంగా బస్‌స్టాప్‌లు, కూడళ్లు, యూటర్న్‌ల సమీపంలో ఇటువంటి ప్రచార సామగ్రి ఏర్పాటు చేయడం వల్ల రాకపోకలకు ఆటంకం కలగడంతో పాటు ప్రమాదాలు జరిగే ముప్పు కూడా ఉందని వారు పేర్కొంటున్నారు.

**ఎంఎంసీ అనుమతులపై సందేహాలు?**

ప్రచార కటౌట్లు, హోర్డింగుల ఏర్పాటుకు సంబంధిత ఎంఎంసీ అధికారుల నుంచి నిబంధనల ప్రకారం అనుమతులు తీసుకున్నారా లేదా అన్న ప్రశ్నలు ఉత్పన్నమవుతున్నాయి. అనుమతులు, ఫీజులు లేకుండానే పెద్దఎత్తున హోర్డింగులు ఏర్పాటు చేసి ఉంటే అది నిబంధనల ఉల్లంఘనతో పాటు స్థానిక సంస్థకు రావాల్సిన ఆదాయానికి గండికొట్టడమే అవుతుందని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు. దీనిపై సంబంధిత అధికారులు సమగ్రంగా పరిశీలించి, నిబంధనలకు విరుద్ధంగా ఏర్పాటు చేసిన వాటిపై తగిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**సినీ తారల రాకతో ట్రాఫిక్ కష్టాలు?**

ఇదిలా ఉండగా, ఈనెల 22న జరగనున్న మాల్ ప్రారంభోత్సవానికి ప్రముఖ సినీ నటుడు తేజ సజ్జ, నటి మీనాక్షి చౌదరి హాజరుకానున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇప్పటికే అత్యంత రద్దీగా ఉండే పనామా గోడౌన్ బస్‌స్టాప్ పరిసరాల్లో సినీ తారలను చూసేందుకు భారీ సంఖ్యలో అభిమానులు, ప్రజలు తరలివచ్చే అవకాశం ఉందని స్థానికులు పేర్కొంటున్నారు. దీంతో ట్రాఫిక్‌కు మరింత అంతరాయం ఏర్పడే పరిస్థితులు ఉన్నాయని వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రచార హోర్డింగుల ఏర్పాటుకు అనుమతులు ఉన్నాయా? నిబంధనలకు అనుగుణంగా ఫీజులు చెల్లించారా? ప్రజల రాకపోకలకు ఇబ్బంది కలగకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకుంటున్నారు? అనే అంశాలపై సంబంధిత ఎంఎంసీ అధికారులు వెంటనే దృష్టి సారించాలని స్థానికులు, సామాజికవేత్తలు కోరుతున్నారు. ప్రజా భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ, అనుమతులు లేకుండా ఏర్పాటు చేసినట్లు తేలితే వాటిని తొలగించి, బాధ్యులపై నిబంధనల మేరకు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేస్తున్నారు. అయితే ఈ ఆరోపణలు, అనుమతుల అంశంపై వారాహి సిల్క్స్ అండ్ సిల్వర్ జ్యువెలరీ మాల్ యాజమాన్యం, సంబంధిత ఎంఎంసీ అధికారుల వివరణ అందాల్సి ఉంది.

# తెలంగాణ విద్యార్థులకు అన్యాయం

**మొదటిపేజీ తరువాయి**




ఆందోళన పెరిగిందని ఆమె అన్నారు. కేవలం నాలుగేళ్లు తెలంగాణలో చదివిన విద్యార్థులను స్థానికులుగా గుర్తించడం వల్ల రాష్ట్ర విద్యార్థులకు తీవ్ర నష్టం జరుగుతుందని కవిత అభిప్రాయపడ్డారు. స్థానికతకు సంబంధించిన నిబంధనల్లో ఇలాంటి మార్పులు తీసుకురావడానికి ముందు విద్యార్థుల భవిష్యత్తు, వారి కుటుంబాల ఆశలు, తెలంగాణ ప్రయోజనాలు దృష్టిలో పెట్టుకోవాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. నీట్ ప్రవేశాల్లో పారదర్శకత, న్యాయం ఉండాలని స్పష్టం చేశారు. నీట్ కౌన్సెలింగ్ సమయంలో ఒక్కో సీటు విద్యార్థి జీవితంలో ఎంతో కీలకంగా మారుతుందని ఆమె పేర్కొన్నారు. నిబంధనల్లో మార్పుల వల్ల అర్హత కలిగిన స్థానిక అభ్యర్థులు వెనుకబడకుండా ప్రభుత్వం జాగ్రత్త వహించాలని సూచించారు. ఇది విద్యార్థులకు ధైర్యం ఇస్తుంది కూడా. తెలంగాణ రాష్ట్ర సాధన వెనుక భవిష్యత్ తరాలకు న్యాయం చేయాలన్న లక్ష్యం ఉందని కవిత గుర్తు చేశారు. తెలంగాణ బిడ్డల కోసం ఏర్పాటు చేసిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో స్థానిక విద్యార్థులకు ఎక్కువ అవకాశాలు దక్కాలని ఆమె చెప్పారు. రాష్ట్రంలో ఎన్నో సంవత్సరాలు చదువుతూ, ఇక్కడే పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న విద్యార్థులు స్థానిక అవకాశాల కోసం ఎదురుచూస్తున్నారని వివరించారు. అలాంటి సమయంలో నాలుగేళ్ల విద్యార్హతను ప్రాతిపదికగా తీసుకుని స్థానికతను నిర్ణయించడం వల్ల రాష్ట్ర విద్యార్థుల అవకాశాలు తగ్గుతాయని ఆమె పేర్కొన్నారు. ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని సమీక్షించి, విద్యార్థులకు స్పష్టమైన భరోసా కల్పించాలని కవిత డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రజల ఆశయాలకు అనుగుణంగా విద్యా విధానాలు ఉండాలని, రాజకీయ నిర్ణయాల కంటే విద్యార్థుల భవిష్యత్తుకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె సూచించారు. స్థానికతపై స్పష్టత లేకపోవడం వల్ల చివరి దశలో విద్యార్థులు నష్టపోకుండా ముందుగానే నిర్ణయం తీసుకోవాలని కోరారు. ఇదే న్యాయబద్ధమైన మార్గం తప్పనిసరి. జీవో 150 అమలుతో మెడిసిన్ ప్రవేశాల్లో సుమారు 1,600 సీట్లు ఇతర రాష్ట్రాలకు చెందిన విద్యార్థులకు వెళ్లే పరిస్థితి ఏర్పడిందని కవిత ఆరోపించారు. ఈ సంఖ్య తెలంగాణ విద్యార్థుల కుటుంబాల్లో ఆందోళనకు కారణమవుతోందని చెప్పారు. వైద్య విద్య కోసం ఏళ్ల తరబడి కష్టపడుతున్న విద్యార్థులకు సీట్లు తగ్గితే వారి భవిష్యత్ ప్రణాళికలు దెబ్బతింటాయని ఆమె వివరించారు. ప్రభుత్వ కాలేజీల నిర్మాణం, మౌలిక సదుపాయాలు, విద్యా వనరుల వెనుక తెలంగాణ ప్రజల పెట్టుబడి ఉందని గుర్తు చేశారు. అందువల్ల స్థానిక విద్యార్థుల హక్కులను కాపాడే విధంగా ప్రవేశ విధానం ఉండాలని, సీట్ల విషయంలో రాష్ట్ర ప్రయోజనాలకు ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరారు. సీట్ల సంఖ్య తగ్గడం వల్ల ప్రభుత్వ మెడికల్ కాలేజీలపై ఆధారపడుతున్న మధ్యతరగతి, సాధారణ కుటుంబాల విద్యార్థులకు మరింత ఇబ్బంది కలుగుతుందని ఆమె అన్నారు. ఈ అంశంపై ప్రభుత్వం గణాంకాలను వెల్లడించి ప్రజలకు పూర్తి వివరాలు తెలియజేయాలని డిమాండ్ చేశారు. వివరించారు. స్థానికత ఆధారంగా మెడికల్ సీట్లు తెలంగాణ బిడ్డలకే దక్కేలా ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకోవాలని కవిత డిమాండ్ చేశారు. కనీసం ఏడేళ్ల పాటు తెలంగాణలో చదివిన విద్యార్థులను స్థానికులుగా పరిగణించే విధంగా నిబంధనలు మార్చాలని ఆమె సూచించారు. ఏడేళ్ల విద్యా నేపథ్యం ఉంటే రాష్ట్ర విద్యా వ్యవస్థతో విద్యార్థికి బలమైన అనుబంధం ఏర్పడుతుందని చెప్పారు. స్థానిక విద్యార్థుల హక్కులను కాపాడటంతో పాటు ఇతర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థులపై అన్యాయం జరగకుండా స్పష్టమైన ప్రమాణాలు రూపొందించాల్సిన అవసరం ఉందని వివరించారు. ప్రవేశ ప్రక్రియ ప్రారంభానికి ముందే ప్రభుత్వం అన్ని సందేహాలను నివృత్తి చేసి, తల్లిదండ్రులకు స్పష్టమైన సమాచారం అందించాలని ఆమె కోరారు. ప్రస్తుత ప్రవేశ ప్రక్రియలో ఏర్పడే సందేహాలకు అధికారులు సమాధానాలు ఇవ్వాలని, విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించాలని ఆమె చెప్పారు. స్థానికతకు సంబంధించిన ప్రమాణాలు భవిష్యత్తులో కూడా స్థిరంగా ఉండేలా చట్టపరమైన రక్షణ కల్పించాలని సూచించారు. ఇదే వారి డిమాండ్. జీవో 150పై ప్రభుత్వం వెంటనే పునరాలోచించి తెలంగాణ విద్యార్థుల ప్రయోజనాలను రక్షించాలని కవిత విజ్ఞప్తి చేశారు. స్థానికత నిబంధనలపై విద్యార్థులు, తల్లిదండ్రుల్లో నెలకొన్న ఆందోళనను తగ్గించేందుకు ప్రభుత్వం సమావేశాలు నిర్వహించాలని సూచించారు. న్యాయ నిపుణులు, విద్యావేత్తలు, విద్యార్థి సంఘాలతో చర్చించి తగిన మార్పులు చేయాలని ఆమె కోరారు. తెలంగాణలో నిర్మించిన మెడికల్ కాలేజీల ప్రయోజనం ముందుగా రాష్ట్ర యువతకు అందేలా విధానం ఉండాలని స్పష్టం చేశారు. నీట్ ర్యాంకులు సాధించిన తెలంగాణ విద్యార్థులకు సీట్ల విషయంలో అనిశ్చితి లేకుండా ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు విడుదల చేయాలని చెప్పారు. భవిష్యత్ తరాలకు అన్యాయం జరగకుండా జీవో 150ను సవరించడం తక్షణ అవసరమని కవిత పేర్కొన్నారు. ప్రభుత్వం ఆలస్యం చేస్తే విద్యార్థుల కౌన్సెలింగ్ ప్రక్రియపై ప్రభావం పడే అవకాశం ఉందని ఆమె హెచ్చరించారు. విద్యార్థుల ప్రయోజనాలపై నిర్ణయం తీసుకోవాలని, రాష్ట్ర భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని న్యాయమైన విధానం రూపొందించాలని కోరారు.

# ఎకరా రూ.264 కోట్లు!

**మొదటిపేజీ తరువాయి**




ఎకరాకు రూ. 237 కోట్ల ధర పలికింది. తాజా వేలం ఆ రికార్డును అధిగమించింది. కొత్త ధర పాత రికార్డుతో పోలిస్తే గణనీయమైన పెరుగుదలను చూపించింది. ఐటీసీ కోహినూర్ హోటల్‌కు ఎదురుగా ఉన్న ఈ భూమి దుర్గం చెరువు, హైటెక్ సిటీ, ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ ప్రాంతాలకు అత్యంత సమీపంలో ఉంది. మల్టీ యూజ్ జోన్‌గా ఉన్నందున వాణిజ్య, కార్యాలయ, ఇతర అభివృద్ధి అవకాశాలకు అనుకూలంగా ఉంది. వేలంలో పాల్గొనే ప్రతి బిడ్డర్ రూ. 10 కోట్ల డిపాజిట్ చెల్లించాల్సి వచ్చింది. దీంతో పోటీ తీవ్రంగా సాగింది. ఈ స్థాయి ధరలు భవిష్యత్‌లో సమీప ప్రాంతాల్లోని భూముల విలువలపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నాయని మార్కెట్ వర్గాలు భావిస్తున్నాయి. రాబోయే వేలాలపై ఆసక్తి పెరుగుతోంది. రాయదుర్గం భూముల వేలం చుట్టూ న్యాయపరమైన వివాదాలు కూడా కొనసాగాయి. తెలంగాణ హైకోర్టు, సుప్రీంకోర్టుల్లో పలు పిటిషన్లు దాఖలయ్యాయి. ఈ ప్రాంతంలో చారిత్రక రాతి కట్టడాలు ఉన్నాయని, దుర్గం చెరువుకు సమీపం కావడంతో పర్యావరణ పరిరక్షణ అంశాలు ఉన్నాయని పిటిషనర్లు పేర్కొన్నారు. యాజమాన్య హక్కులపై వివాదాలు ఉన్నాయన్న వాదనలు కూడా వినిపించాయి. అయితే వేలం ప్రక్రియ నిలిపివేయాలని కోరిన అభ్యర్థనలను న్యాయస్థానాలు అంగీకరించలేదు. ఈ ప్లాట్లు రక్షిత వారసత్వ ప్రాంతాలు, బఫర్ జోన్ల పరిధిలో లేవని ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో వేలం ప్రక్రియ ముందుకు సాగింది. చివరకు భారీ ధర నమోదవడంతో ప్రభుత్వం భూమి విలువను సమర్థవంతంగా మార్కెట్‌లో పరీక్షించినట్టయింది. తాజా ఫలితం పెట్టుబడిదారుల నమ్మకాన్ని కూడా ప్రతిబింబించింది. భవిష్యత్ అభివృద్ధిలో వారసత్వ పరిరక్షణ, పర్యావరణ అంశాలు కీలకంగా ఉండనున్న నేపథ్యంలో అధికారిక అనుమతులు, నిబంధనల అమలు పర్యవేక్షణపై ప్రత్యేక దృష్టి అవసరం ఉంటుంది. పరిరక్షణకు పారదర్శకత కూడా మారింది. గత కొన్నేళ్లుగా రాయదుర్గం భూముల ధరలు నిరంతరం పెరుగుతున్నాయి. 2025లో ఎకరా ధర రూ. 177 కోట్లుగా ఉండగా, ఇప్పుడు రూ. 264 కోట్లకు చేరింది. అంటే ఏడాది వ్యవధిలోనే ధర గణనీయంగా పెరిగింది. ఐటీ, నాలెడ్జ్ సిటీ గ్రోత్ కారిడార్‌లో రాయదుర్గం కీలక స్థానంగా మారడం ఈ పెరుగుదలకు బలమైన కారణం. మెట్రో కనెక్టివిటీ, ప్రధాన రహదారులు, కార్యాలయ సముదాయాలు, హోటళ్లు, నివాస ప్రాజెక్టులు ప్రాంత ఆకర్షణను పెంచుతున్నాయి. సంస్థలు అధిక విలువైన ప్రాజెక్టులకు అనువైన స్థలాల కోసం పోటీ పడుతున్నాయి. భవిష్యత్ వాణిజ్య అవసరాలపై ఆశావాదం కూడా బిడ్లను పైకి నడిపిస్తోంది. తాజా వేలం నగర పశ్చిమ ప్రాంతంలో భూమి విలువకు ఉన్న బలమైన డిమాండ్‌ను స్పష్టంగా చూపించింది. దీంతో రాయదుర్గం మరోసారి పెట్టుబడిదారుల దృష్టిని ఆకర్షించింది. ముఖ్యంగా సంస్థలు కార్యాలయ సముదాయాలు, వాణిజ్య కేంద్రాలు, మిశ్రమ వినియోగ ప్రాజెక్టులకు ఈ ప్రాంతాన్ని అనుకూలంగా చూస్తున్నాయి. సంకేతంగా మారింది. తాజా వేలం విజయంతో టీజీఐఐసీ మరో కీలక నిర్ణయం ప్రకటించింది. ఇదే సర్వే నంబరులో ఉన్న మరో 5.38 ఎకరాల ప్లాట్‌కు ఆగస్టు 28న ఈవేలం నిర్వహించనుంది. ఇప్పటి రికార్డు ధర దృష్ట్యా ఈ ప్లాట్‌పై కూడా బలమైన పోటీ ఉంటుందన్న అంచనాలు ఉన్నాయి. కొత్త వేలంలో ఎకరా ధర రూ. 264 కోట్లకు సమీపిస్తుందా, దానిని మించుతుందా అన్న ఆసక్తి నెలకొంది. వరుస వేలాలు రాయదుర్గం మార్కెట్ విలువను మరింత స్పష్టంగా నిర్ధారించే అవకాశం ఉంది. ప్రభుత్వానికి భారీ ఆదాయం రావడంతో పాటు, నగర భూముల వాస్తవ మార్కెట్ సామర్థ్యం బయటపడుతోంది. అయితే అధిక భూమి ధరలు భవిష్యత్ ప్రాజెక్టుల వ్యయాలను పెంచే అవకాశం కూడా ఉంది.

# పీఆర్‌టీయూ పత్రిక బలోపేతానికి కె.వి. రమణ సేవలు అభినందనీయం

## ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి

**భద్రాచలం, విశాల భారతి**

పీఆర్‌టీయూ పత్రిక ఉపసంపాదకులు కె.వి. రమణ పత్రికా రంగంలో అందిస్తున్న సేవలు అభినందనీయమని పీఆర్‌టీయూ ఎమ్మెల్సీ శ్రీ పింగిలి శ్రీపాల్‌రెడ్డి అన్నారు. భద్రాచలంలోని పీఆర్‌టీయూ ప్రాంతీయ కార్యాలయంలో కె.వి. రమణను నాయకులు, ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ శ్రీపాల్‌రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సమస్యలు, విద్యారంగానికి సంబంధించిన అంశాలను సమర్థవంతంగా వెలుగులోకి తీసుకురావడంలో కె.వి. రమణ చేస్తున్న కృషి ప్రశంసనీయమన్నారు. పీఆర్‌టీయూ పత్రికను మరింత బలోపేతం చేయడంలో ఆయన సేవలు ప్రత్యేకంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిక్షం గౌడ్, మంచిర్యాల జిల్లా అధ్యక్షులు శంకర్, ఖమ్మం జిల్లా అధ్యక్షులు కట్టా శేఖర్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు నరసయ్య, ప్రధాన కార్యదర్శి ప్రభాకర్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ధనికొండ శ్రీనివాస్, రాష్ట్ర కార్యదర్శి తోటమల్ల సురేష్‌బాబు, తన్నీరు శ్రీను తదితరులు పాల్గొన్నారు. అనంతరం కె.వి. రమణకు శాలువా కప్పి, పుష్పగుచ్ఛం అందజేసి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు రామకృష్ణ, డి. శ్రీనివాస్, ఎస్.ఎస్. రవి, వివిధ మండలాల అధ్యక్షులు, జిల్లా, రాష్ట్ర బాధ్యులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# రేవంతుకు బ్రేకులు వేసింది ఎవరు ?




**మొదటిపేజీ తరువాయి**

ఒప్పందాల ప్రక్రియ కొనసాగాల్సి ఉంది. ఇప్పుడు ముఖ్యమంత్రి స్థానంలో తెలంగాణ అధికారులు అమెరికా కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్లనున్నారు. తద్వారా పర్యటన పూర్తిగా నిలిచిపోకుండా అధికారిక లక్ష్యాలను కొనసాగించే ప్రయత్నం మొదలైంది. అమెరికా పర్యటన వెనుక తెలంగాణ ప్రభుత్వానికి విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధన రంగాల్లో అంతర్జాతీయ భాగస్వామ్యాలు ప్రధాన లక్ష్యంగా ఉన్నాయి. హార్వర్డ్, ఎంఐటీ, నార్త్ ఈస్టర్న్ యూనివర్సిటీ, వర్జీనియా టెక్ వంటి సంస్థలతో సంబంధాలు బలోపేతం చేయాలని ప్రభుత్వం భావించింది. ప్రపంచస్థాయి విద్యా సంస్థలను హైదరాబాద్ వైపు ఆకర్షించడం, యువతకు అంతర్జాతీయ నైపుణ్యాలు అందించడం, పరిశ్రమలకు అవసరమైన ప్రతిభను తయారు చేయడం లక్ష్యంగా పలు ప్రతిపాదనలు సిద్ధమయ్యాయి. రేవంత్ రెడ్డి తన స్పందనలో దేశ నిర్మాణం, యువత భవిష్యత్తు వంటి అంశాల విషయంలో రాజకీయాలకు అతీతంగా ఆలోచించాల్సిన అవసరం ఉందని చెప్పారు. కేంద్రం తీసుకొచ్చిన నూతన విద్యా విధానంతో అనుసంధానం చేస్తూ ప్రపంచ ప్రముఖ సంస్థలను తెలంగాణకు తీసుకురావాలన్న ఉద్దేశంతోనే పర్యటన రూపొందిందని వివరించారు. అమెరికా పర్యటనకు తాను వెళ్లకపోయినా, అధికారులు ముందుగా ఖరారైన సమావేశాలు, భాగస్వామ్య ఒప్పందాలను పూర్తి చేయాలని సూచించారు. అయితే అనుమతి నిరాకరణ వెనుక రాజకీయ కారణాలపై చర్చ మొదలైంది. కేంద్రం అధికారికంగా రాజకీయ కోణాన్ని ప్రస్తావించినట్లు సీఎంవో తెలిపినప్పటికీ, విస్తృతమైన కారణాలను బహిరంగంగా వెల్లడించలేదు. దీంతో తెలంగాణ రాజకీయాల్లో పలు ఊహాగానాలు వినిపిస్తున్నాయి. కొండా సుష్మిత వ్యాఖ్యలతో కాంగ్రెస్ అంతర్గత విభేదాలపై ఇప్పటికే చర్చ సాగుతోంది. మరోవైపు శక్తి పథకం విషయంలో పాలిటెక్నిక్ విద్యార్థుల ఆందోళనలు, 22ఎ పరిధిలో నిషేధిత భూముల సమస్యపై బాధితుల నిరసనలు ప్రభుత్వానికి ఒత్తిడి పెంచుతున్నాయి. ఈ పరిణామాల మధ్య ముఖ్యమంత్రి రాష్ట్రానికి త్వరగా తిరిగి రావడం రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకుంది. అయితే అమెరికా పర్యటన రద్దుకు ఈ అంశాలే కారణమని నిర్ధారించే అధికారిక ఆధారాలు ఇప్పటివరకు లేవు. అందువల్ల ప్రచారాన్ని వాస్తవంగా చూడటం తొందరపాటు అవుతుంది. కేంద్ర అనుమతి ప్రక్రియ, రాజకీయ పరిస్థితులు, పరిపాలనా అవసరాల మధ్య అసలు కారణం ఏమిటన్నది మరింత స్పష్టత రావాల్సి ఉంది. అప్పటివరకు ఊహాగానాలకే పరిమితం కావాలి. మరో కోణంలో చూస్తే రేవంత్ రెడ్డి పర్యటన మొదట చాలా విస్తృతంగా రూపొందింది. ఆగస్టు 17 నుంచి సెప్టెంబర్ 10 వరకు బ్రిటన్, అమెరికా, జర్మనీ, చైనా పర్యటనకు ప్రణాళిక సిద్ధమైంది. అనంతరం షెడ్యూల్‌ను కుదించి బ్రిటన్, అమెరికాకు మాత్రమే పరిమితం చేశారు. తాజాగా అమెరికా దశ కూడా రద్దవడంతో విదేశీ పర్యటన చిన్నదైంది. ఈ పరిణామం ముఖ్యమంత్రి రాష్ట్ర రాజకీయాలపై దృష్టి పెట్టాల్సిన అవసరం పెరిగింది. కాంగ్రెస్‌లో అంతర్గత సమన్వయం, సంక్షేమ పథకాల అమలు, భూ సమస్యలు, విద్యార్థుల ఆందోళనలు వంటి అంశాలు ముందున్నాయి. మరోవైపు పెట్టుబడుల ఆకర్షణ, విద్యా భాగస్వామ్యాలు వంటి కార్యక్రమాలు కూడా ఆగకూడదన్న ఉద్దేశంతో అధికారులను అమెరికాకు పంపిస్తున్నారు. దీంతో పరిపాలనా లక్ష్యాలు కొనసాగుతూనే, ముఖ్యమంత్రి రాజకీయంగా రాష్ట్రంలో అందుబాటులో ఉండే పరిస్థితి ఏర్పడింది. కేంద్ర నిర్ణయం చుట్టూ రాజకీయ విమర్శలు పెరిగినా, తెలంగాణ ప్రభుత్వం మాత్రం పెట్టుబడులు, విద్య, పరిశ్రమల అంశాలను ముందుకు తీసుకెళ్తోంది. ఇప్పుడు ప్రశ్న రేవంత్ రెడ్డి అమెరికా పర్యటన రద్దు వెనుక రాజకీయ సందేశం ఏమిటన్నదే. కేంద్రం అనుమతి ఇవ్వకపోవడాన్ని కాంగ్రెస్ వర్గాలు రాజకీయ జోక్యంగా చూస్తున్నాయి. బీజేపీ వైపు నుంచి మాత్రం అధికారిక వివరణ వెలువడే వరకు చిత్రంపై నిర్ణయం చెప్పడం కష్టం. ముఖ్యమంత్రి లండన్ నుంచే తిరిగి రావడం రాజకీయాలకు కొత్త చర్చకు దారితీసింది. కాంగ్రెస్‌లో నాయకత్వ సమన్వయం, ప్రజా సమస్యలపై స్పందన, పార్టీ సంస్థాగత బలం వంటి అంశాల్లో రేవంత్ ఇప్పుడు మరింత చురుగ్గా వ్యవహరించాల్సి ఉంటుంది. అదే సమయంలో అమెరికా అధికారిక కార్యక్రమాలను అధికారులు విజయవంతంగా పూర్తి చేస్తే ప్రభుత్వ లక్ష్యాలకు పెద్ద నష్టం ఉండకపోవచ్చు. కానీ ముఖ్యమంత్రి పర్యటనకు అనుమతి రాకపోవడం మాత్రం కేంద్ర, రాష్ట్ర సంబంధాలపై చర్చ పెరగవచ్చు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ స్పందన, కేంద్ర వివరణ, తెలంగాణ పరిణామాలు ఈ వ్యవహారానికి తుది రాజకీయ అర్థాన్ని నిర్ణయిస్తాయి. అప్పటివరకు ఇది ఆసక్తికరమైన పరిణామం.

## తెలంగాణ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో ధర్నా




**తిరుమలగిరి విశాల భారతి :** పాలిటెక్నిక్ విద్యార్థులు జీవితలతో చెలగటమ జీవో నెంబర్ :97ను వెంటనే రద్దు చేయాలని శుక్రవారం తిరుమలగిరి మండల కేంద్రంలో టీజీవీపీ రాష్ట్ర కో ఆర్డినేటర్ హరీష్ మాట్లాడుతూ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకోసం మెరుపు ధర్నా చేయడం జరిగింది. 70 సంవత్సరల పాలిటెక్ని కళాశాల చరిత్ర కలిగిన పాలిటెక్నిక్ విద్యావ్యవస్థలను కాపాడలని, భవిష్యత్తు ప్రభావితం చేసే నిర్ణయాలు వెంటనే వెనక్కు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. తెలంగాణ స్కిల్ యూనివర్సిటీ పరిధిలో తీసుకురావడానికి జీవో నెంబర్ : 97 శక్తి స్కిమ్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి అని డిమాండ్ చేశారు. పాలిటెక్నకు కళాశాల యధావిధిగా టి జి ఎస్ బి టెట్ ఆధ్వర్యంలో కొనసాగించాలనికోరారు. పాలిటెక్నిక్ కేవలం విద్య నైపుణ్యం, శిక్షణకు పర్వతమైనవికదు పరిశ్రమలకు అవసరమైన సాంకేతిక నిపుణులు తయారు చేసే విద్యా వ్యవస్థఅని చెప్పడం జరిగింది.ఈ కార్యక్రమం లో టీజీవిపి నాయకులు పాలుగోనారు.

## సీపీఎస్ రద్దు చేసి ఓపీఎస్‌ను పునరుద్ధరించాలి

**ఆగస్టు 23న ఎల్బీ స్టేడియం మహాసభకు తరలిరండి.**

**మరిపెడ విశాల భారతి:** ఉద్యోగ, ఉపాధ్యాయుల భవిష్యత్తుకు భద్రత లేని సీపీఎస్‌ను రద్దు చేసి పాత పెన్షన్ విధానం (ఓపీఎస్)ను పునరుద్ధరించాలని టీఎస్‌సీపీఎస్‌ఈయూ మరిపెడ మండల శాఖ డిమాండ్ చేసింది. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం వెంటనే ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరింది. ఈ నెల 23న హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో నిర్వహించే 'సీపీఎస్ రద్దు-ఓపీఎస్ అమలు శంఖారావం' మహాసభకు ఉద్యోగులు, ఉపాధ్యాయులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని పిలుపునిచ్చింది.

## జర్నలిస్టుల ఆధ్వర్యంలో నూతన ఎస్ఐకి సన్మానం




**విశాల భారతి గూడూరు :** నూతనంగా గూడూరు ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన సి హెచ్ రమేష్ బాబును టీయూడబ్ల్యూజే ఐజేయు) తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఐజేయు నాయకులు శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సహకరించి శుభాకాంక్షలు తెలిపారు ఈ సమావేశంలో శాంతిభద్రతల పరిరక్షణలో జర్నలిస్టుల సహకారం ఉంటుందని మీడియా విధులకు సంబంధించిన అంశాలపై చర్చించారు ఈ యొక్క కార్యక్రమంలో గూడూర్ టీయూడబ్ల్యూజే ఐజేయు గూడూరు మండల అధ్యక్షులు గుర్రపు యాకంబరం జిల్లా ఉపాధ్యక్షులు ముక్తవరం సత్యనారాయణ కోరే పాపయ్య మండల నాయకులు బూరుగు నవనీత్ కుమార్ భీమ గాని యాదగిరి మంతాపురం యాకయ్య ఎల్లంకి వెంకటేష్, భూక్యమోహన్ అర్కాల రాజేందర్ పానుగంటి అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

## అక్రమ నల్లబెల్లం, పట్టిక పట్టివేత

**డోర్నకల్ విశాల భారతి:** గుడుంబా తయారీకి వినియోగించే అక్రమ నల్లబెల్లం, పట్టికను తరలిస్తున్న వ్యక్తిని దంతాలపల్లి పోలీసులు శుక్రవారం పట్టుకున్నారు. ఎస్ఐ రవికుమార్ ఆధ్వర్యంలో పోలీసులు బొడ్లాడ క్రాస్‌రోడ్డు వద్ద ఉదయం వాహనాల తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో టీఎస్08టీ8258 నంబరు గల బొలెరో వాహనాన్ని తనిఖీ చేయగా.. హైదరాబాద్ బాలానగర్‌కు చెందిన కెంపే శివానంద 2,250 కిలోల నల్లబెల్లం, 20 కిలోల పట్టికను తరలిస్తూ పట్టుబడ్డాడు. పోలీసులు వాహనంతో పాటు నల్లబెల్లం, పట్టికను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ సుమారు రూ.2.27 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుడిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## చిక్లీ మల్లన్న ఆలయ నిర్మాణానికి రూ.51 వేల విరాళం

**నిజామాబాద్ జిల్లా విశాల భారతి :** మాక్లూర్: మండలంలోని చిక్లీ గ్రామంలో నిర్మిస్తున్న మల్లన్న ఆలయ నిర్మాణానికి నిజామాబాద్ జిల్లా మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ అజార్ కిషన్ రావు రూ.51 వేల విరాళాన్ని అందజేశారు. ఆలయ నిర్మాణానికి తన వంతు సహాయంగా ఈ మొత్తాన్ని అందించినట్లు ఆయన తెలిపారు. గ్రామంలో మల్లన్న ఆలయ నిర్మాణం పూర్తయితే భక్తులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని, ఆలయ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని కోరారు. ఈ సందర్భంగా గ్రామస్తులు అజార్ కిషన్ రావుకు కృతజ్ఞతలు తెలిపారు.



## ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను పరిశీలించిన ఎమ్మెల్యే మురళి నాయక్



- **200 కోట్లతో నిర్మాణం**
- **త్వరగా పూర్తి చేయాలని కాంట్రాక్టర్లు ఆదేశాలు**
- **హర్షం వ్యక్తం చేసిన గ్రామస్తులు**
- **ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్**

**గూడూరు విశాల భారతి**

ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న తెలంగాణ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాల నిర్మాణ పనులను శుక్రవారం డాక్టర్ మురళి నాయక్ పరిశీలించారు.పాఠశాల నిర్మాణ పురోగతి,గదుల నిర్మాణం మరియు నాణ్యతా ప్రమాణాలను ఆయన స్వయంగా క్షేత్రస్థాయిలో అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మురళి నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను, ఆధునిక సదుపాయాలను ఒకే చోట అందుబాటులోకి తేవాలనే గొప్ప సంకల్పంతో ఈపాఠశాలల నిర్మాణాన్ని చేపట్టడం జరిగిందని తెలిపారు.200 కోట్లతో ఈ పాఠశాలను నిర్మిస్తూ పాఠశాలలో చదువుకున్నటువంటి విద్యార్థులు 2,683 గాను ఐదువేల స్క్వేర్ ఫీట్స్ తో అత్యాధునిక పరికరాలతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దే ఈ బృహత్తర ప్రాజెక్టు పనుల్లో ఎక్కడా రాజీ పడకుండా,నిర్దేశిత గడువులోగా నిర్మాణాన్ని పూర్తి చేయాలని అధికారులను, కాంట్రాక్టర్లను ఎమ్మెల్యే ఆదేశించారు. కే యం బి కంపెనీ మొదలుపెట్టిన పనులు పూర్తిచేసి వచ్చే సంవత్సరం కల్లా విద్యార్థులకు అందివాలనిఆయన అన్నారు. ఇటు మహబూబాబాద్ అటు గూడూరు నిర్మించే దగ్గర తలపెట్టిన కార్యక్రమం పూర్తిచేస్తే సకాలంలో విద్యార్థులకు మేలు చేసిన వారు అవుతామని అన్నారు. జిల్లా కాంగ్రెస్ నాయకులు తేజ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ నిర్మాణ పనుల పరిస్థితులు, వాటి స్థల విస్తీర్ణం అడిగి తెలుసుకున్నారు. 20 ఎకరాలలో ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మించి మహబూబాబాద్ జిల్లాలో మొట్టమొదటిసారిగా విద్యార్థులకు అందివ్వడమే తమ లక్ష్యమన్నారు. ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు, ఎమ్మెల్యే భూక్య మురళి నాయక్ చెప్పిన విధంగానే అతి త్వరలోనే కాల ఏది లోనే పూర్తి చేసి అందిస్తామని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్, మండల అధ్యక్షులు ధరావత్ బాలాజీ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి, సర్పంచ్ రమేష్‌నాయక్, టౌన్ అధ్యక్షులు రాసమల్ల యాకయ్య, జిల్లా నాయకులు రమేష్ చందర్ రెడ్డి, ప్రదీప్ రెడ్డి, తేజ నాయక్, కాంగ్రెస్ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ పోలీస్ స్టేషన్‌ను ఎస్పీ ఆకస్మిక తనిఖీ



- **రికార్డులు సిసిటి ఎన్ఎస్ నిర్వహణ పక్కగా ఉండాలి**
- **బాధితులకు న్యాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యం: ఎస్పీ ఆకాంక్ష యాదవ్**

**యాదాద్రి భువనగిరి, విశాల భారతి:**

యాదాద్రి భువనగిరి జిల్లాలో పోలీస్ వ్యవస్థ మరింత ప్రజలకు చేరువ కానుంది. జిల్లా ఎస్పీ అక్షాన్ష్ యాదవ్ ఐపీఎస్ చౌటుప్పల్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా తనిఖీ చేయడం పోలీస్ శాఖలో నూతన ఉత్సాహాన్ని నింపింది. ఈ సందర్భంగా స్టేషన్ లోని జనరల్ డైరీ, సీసీటీఎన్ఎస్ విధానం, రికార్డులు, రిజిస్టర్ల నిర్వహణను ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డుల నిర్వహణ పక్కాగా ఉండాలని, ప్రతి వివరం పారదర్శకంగా ఉండాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.

**ప్రజలకు భరోసా.. బాధితులకు వేగవంతమైన న్యాయం**

పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారుడిని గౌరవంగా, మర్యాదగా ఆహ్వానించి, వారి సమస్యలను ఓర్పుతో వినాలని ఎస్పీ సూచించారు. బాధితులకు చట్టపరంగా త్వరితగతిన న్యాయం అందించడమే తమ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ముఖ్యంగా పెరుగుతున్న సైబర్ నేరాలపై ప్రజలను అప్రమత్తం చేయడానికి సోషల్ మీడియా వేదికగా విస్తృత అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. క్రమశిక్షణ, పారదర్శకత, అంకితభావంతో పనిచేస్తేనే సమర్థవంతమైన పోలీసింగ్ సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఎస్పీ తనిఖీలతో జిల్లాలో వృత్తిపరమైన పోలీసింగ్ మరింత బలోపేతం కానుందని, ప్రజలకు మెరుగైన సేవలు అందనున్నాయని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మథ కుమార్, ఎస్ ఐలు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ఘోర రోడ్డు ప్రమాదం




**విశాల భారతి గూడూరు :** గూడూరు మండల పరిధిలోని కోబాల్ తండా క్రాస్ వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది ప్రమాదానికి గురైన వ్యక్తి గుండెంగా గ్రామం ముత్యాలమ్మ తండాకు చెందిన భూక్య భాస్కర్30 పద్మ 32ఇద్దరూ భార్యాభర్తలు టు వీలర్ మీద కోబాల్ తండాలో బంధువులు చనిపోవడంతో దాన సంస్కారాలకు వెళ్లి వస్తున్న క్రమంలో కోబల్ తండ క్రాస్ వద్ద ఓవర్ స్పీడ్ తో వస్తున్న టీఎస్ 03 యు సి 2564 నంబర్ గల డీసీఎం టూవీలర్ ను ఢీకొట్టగా భార్య భర్తలకు తీవ్ర గాయాలుకగ భాస్కర్ కు రెండు కాళ్లు విరిగిపోయి భార్య పద్మకు అప మార్గస్థితిలో ఉండడంతో స్థానికులు గమనించి 108 లో గూడూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా వైద్యులు పరీక్షించి మెరుగైన వైద్యం కోసం వరంగల్ ఎంజీఎం కు తరలించడం జరిగింది

## మదీనా మసీద్ నూతన కమిటీ ఎన్నిక



**మునగాల ఆగస్టు 21: విశాల భారతి :** మండల పరిధిలోని బరాకగూడెం గ్రామంలో శుక్రవారం ముస్లిం మైనార్టీలకు సంబంధించిన మదీనా మసీద్ కమిటీని గ్రామ ముస్లిం పెద్దలు సమక్షంలో ఏకగ్రీవంగా కమిటీని ఎన్నుకున్నారు. గౌరవ సలహాదారునిగా షేక్ లాల్ మొహమ్మద్ ,కమిటీ అధ్యక్షునిగా షేక్ రఫీ ,ఉపాధ్యక్షుడిగా జానీ పాషా లను ఎన్నుకున్నారు .ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన కమిటీ అధ్యక్షులు షేక్ రఫీ మాట్లాడుతూ తనపై నమ్మకంతో కమిటీ అధ్యక్షునిగా ఎన్నుకున్నందుకు గ్రామ ముస్లిం సహోదరులకు కృతజ్ఞతలు తెలిపారు.అదేవిధంగా మసీదు అభివృద్ధికి అందరి సహాయ సహకారాలతో తన వంతు కృషి చేస్తానని అన్నారు.అనంతరం మైనార్టీ నాయకులు నూతనంగా ఎన్నికైన కమిటీకి శుభాకాంక్షలు తెలుపుతూ వారికి సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ముస్లిం పెద్దలు ముస్లిం సహోదరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఐక్యంగా ఉండాలి

**కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర**



**మోతె ఆగస్టు 21 విశాల భారతి :** కాంగ్రెస్ పార్టీ ని గ్రామ గ్రామాన బలోపేతం చేయాలని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కీసర సంతోష్ రెడ్డి అన్నారు శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన గ్రామ కాంగ్రెస్ పార్టీ ఎన్నిక సందర్భంగా పాల్గొన్న అయన మాట్లాడుతూ కార్యకర్తలు కలిసి కట్టుగా పని చేస్తే ఎదుటి పార్టీ వారికీ డిపాజిట్ కూడా రావద్దని తెలిపారు గ్రామాలలో చిన్న చిన్న కారణాల తొ కార్యకర్తల మధ్య అవగాహన లోపం వల్ల పార్టీలొ పని చేసే వారిని ఓటమి పాలు చేయవద్దని ఐక్యంగా ఉండాలని రాబోయే ఏ ఎన్నికలు వచ్చిన విజయ బావుట ఎగరావేయాలని కోరారు అనంతరం గ్రామ కమిటీ ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమం లొ మాజీ జడ్పి టి సి పుల్లారావు కిసాన్ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మధుసుధన్ రెడ్డి గ్రామ అధ్యక్షులు గా నిమ్మనగోటి శ్రీకాంత్ సీనియర్ నాయకులు నారాయణ రెడ్డి వెంకట్ రెడ్డి హన్మారెడ్డి యల్లా రెడ్డి ఉపేందర్ రెడ్డి వెంకన్న సాలయ్య నారాయణ కాటం రాజు ఆంజనేయులు మాల్సూర్ ఉపేందర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు

## సర్పంచ్ పెద్ది కృష్ణమూర్తి గౌడ్ కు శ్రీ సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ ఆహ్వాన పత్రిక



**దేవరుప్పుల విశాల భారతి :** మండలం, చిన్నమడూర్ గ్రామంలో కల్లుగీత కార్మిక సహకార సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన శ్రీ సర్ధార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహ ఆవిష్కరణ సందర్భంగా ఆ సంఘం నాయకులు దేవరుప్పుల గ్రామ సర్పంచ్ పెద్ది కృష్ణ మూర్తిని కలిసి ఈ నెల 23082026న ఆదివారం ఉదయం 11:00 గంటలకు విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉందని ఆ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమానికి రావాలని ఆహ్వానించి ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో ముసి గుంపుల నరేష్ గౌడ్ గీత కార్మిక సహకార సంఘం అధ్యక్షుడు,రాంపల్లి పరమేష్ గౌడ్ వార్డు సభ్యుడు,పరిధుల లక్ష్మీ నరసయ్య గౌడ్ వార్డు సభ్యుడు,సంఘం సభ్యులు ముసిగింపుల ఐలయ్య గౌడ్,మొగుళ్ల నరసయ్య గౌడ్,ముసి గుంపుల ఐలయ్య గౌడ్,పరిధుల శ్రీధర్ గౌడ్,బత్తిని సుదర్శన్ గౌడ్ పాల్గొన్నారు.

## గానుపాకుల కుంట నిండడంతో రైతుల సంబరాలు



**దేవరుప్పుల విశాల భారతి :** పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీ రెడ్డి కృషితో దేవాదుల ప్రాజెక్టు నుంచి ఎస్సారెస్పీ కాలువల ద్వారా సాగునీరు అందడంతో దేవరుప్పుల మండలం కోల్కొండ- దొండబండ తండా మధ్యలోని గానుపాకుల కుంట పూర్తిగా నిండింది. దీంతో సుమారు 30-40 ఎకరాల ఆయకట్టు రైతులకు సాగునీరు అందుబాటులోకి రావడంతో రైతులు ఆనందం వ్యక్తం చేస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ తమ పంటలకు సాగునీరు అందేలా చర్యలు తీసుకున్న ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డికి, కాంగ్రెస్ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దావేర అనిల్ కుమార్ రైతులతో కలిసి కుంటను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సాగునీటి సమస్యల పరిష్కారానికి ఎమ్మెల్యే యశస్వినీ రెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. పంటలకు నీరు అందడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారని తెలిపారు.

## రామరాజుపల్లిలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యం

**రైతు నారు పంటకు నష్టం**

**దేవరుప్పుల విశాల భారతి :** మండలం రామరాజుపల్లి గ్రామంలోని ఎస్సీ కాలనీలో పంచాయతీ సిబ్బంది నిర్లక్ష్యంతో రైతు మాదారపు రాములు నారు పంటకు నష్టం వాటిల్లిందని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపంలో రోడ్డు పక్కన గడ్డికి మందు పిచికారీ చేసే సమయంలో పక్కనే నాట్లకు సిద్ధంగా ఉన్న నారు పంటను గమనించకుండా మందు పిచికారీ చేశారని రైతు తెలిపారు. దీంతో నారు మొత్తం దెబ్బతిని పాడైపోయిందన్నారు. నాట్లు వేసేందుకు సిద్ధంగా ఉన్న సమయంలో పంట నష్టపోవడంతో తీవ్రంగా నష్టపోయానని రాములు ఆవేదన వ్యక్తం చేశారు. ఘటనపై అధికారులు స్పందించి పంట నష్టాన్ని పరిశీలించి, తగిన నష్టపరిహారం అందించాలని ఆయన కోరారు.

**స్థలం:** ఎస్సీ కాలనీ సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ సమీపం, రామరాజుపల్లి గ్రామం, దేవరుప్పుల మండలం, జనగామ జిల్లా.



## క్రమశిక్షణే విజయానికి తొలి మెట్టు

**నేరాలకు దూరంగా ఉండాలి.. మరిపెడ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎల్ పవన్ కుమార్.**



**మరిపెడ విశాల భారతి:** విద్యార్థులు క్రమశిక్షణతో మెలగడం విజయానికి తొలి మెట్టు అని మరిపెడ సీఐ ఎల్. పవన్ కుమార్ అన్నారు. మరిపెడలోని ట్రైబల్ వెల్ఫేర్ గురుకుల కాలేజీ, పాఠశాల విద్యార్థులకు సైబర్ నేరాలు, రోడ్డు ప్రమాదాలు, మత్తు పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సీఐ పవన్ కుమార్, ఎస్ఐ గండ్రాతి సతీష్‌లు విద్యార్థులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా విద్యార్థుల నైతిక ప్రవర్తనపై ప్రత్యేకంగా అవగాహన కల్పించారు. ఇటీవల చోటుచేసుకున్న పలు హత్య ఘటనలను ఉదాహరణలుగా వివరిస్తూ.. నేర ప్రవృత్తికి దారితీసే కారణాలను విద్యార్థులకు వివరించారు. చెడు స్నేహాలు, మత్తు పదార్థాలు, ఆన్‌లైన్ మోసాలు వంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని, రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ప్రపంచంలో అత్యధిక యువత కలిగిన దేశం భారతదేశమని, నేటి విద్యార్థులే రేపటి దేశ భవిష్యత్తు అని సీఐ పవన్ కుమార్ పేర్కొన్నారు. విద్యార్థులు క్రమశిక్షణ, నైతిక విలువలు, బాధ్యతతో మెలుగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. చెడు అలవాట్లకు, నేర ప్రవృత్తికి దూరంగా ఉంటూ సమాజానికి ఆదర్శంగా నిలవాలని విద్యార్థులను మోటివేట్ చేశారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాంమోహన్, వైస్ ప్రిన్సిపాల్ రాజ్‌కుమార్, పీఈటీ బాలు మహేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద వాహనాల తనిఖీ: ఎస్ ఐ సురేష్




**పినపా విశాల భారతి :** పినపాక మండల పరిధిలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్డు వద్ద ఎస్ఐ సురేష్ ఆధ్వర్యంలో పోలీసులు వాహనాల తనిఖీలు చేపట్టారు. ఆ మార్గంలో వెళ్తున్న వాహనాలను నిలిపి రికార్డులను, పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ సురేష్ మాట్లాడుతూ.. అక్రమ రవాణాను అరికట్టడంతో పాటు రహదారి భద్రతను పెంపొందించేందుకే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు తప్పనిసరిగా డ్రైవింగ్ లైసెన్స్, ఆర్‌సీ సహా అన్ని పత్రాలను తమ వెంట ఉంచుకోవాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కార్లు మరియు ఇతర వాహనాల్లో ప్రయాణించే వారు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, అతివేగంగా ప్రయాణించడం వంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ సురేష్ స్పష్టం చేశారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని కోరారు. అనుమానాస్పద వాహనాలు, అక్రమ రవాణాకు సంబంధించిన సమాచారం కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ప్రధాన రహదారులపై ఇటువంటి తనిఖీలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు. ఈ తనిఖీల్లో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## చౌటుప్పల్‌లో ఘనంగా బిర్యానీ పాయింట్ ప్రారంభం

- **యువత స్వయం ఉపాధిపై దృష్టి సాధించాలి**
- **బత్తుల విప్లవ్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు**




**చౌటుప్పల్,విశాల భారతి:** మండల కేంద్రంలోని 13వ వార్డు వలిగొండ చౌరస్తాలో ఏర్పాటు చేసిన తాటి బెల్లం టీ పాయింట్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బిర్యానీ పాయింట్ ను ఘనంగా ప్రారంభించారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ జిల్లా నాయకులు బత్తుల విప్లవ్ కుమార్ గౌడ్ హాజరై తన చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి బిర్యానీ పాయింట్ ను ప్రారంభించారు. అనంతరం నిర్వాహకుడు మాతృ కు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. చౌటుప్పల్ వంటి వేగంగా అభివృద్ధి చెందుతున్న పట్టణంలో ఇలాంటి ఫుడ్ పాయింట్స్ ఏర్పాటు చేయడం వల్ల స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు లభించడంతో పాటు ప్రజలకు నాణ్యమైన, రుచికరమైన ఆహారం అందుబాటులోకి వస్తుందని అన్నారు. తాటి బెల్లం టీ తో పాటు ఇప్పుడు బిర్యానీ కూడా అందుబాటులోకి రావడం వల్ల వలిగొండ చౌరస్తా మరో ఫుడ్ హబ్ గా మారబోతుందని తెలిపారు. నూతన వ్యాపారంలో మాతృ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు గంగాపురం నగేష్, మాధగోని శేఖర్, మలిగే మల్లేష్, మోగుదాల రాకేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు. స్థానికులు, మిత్రులు పెద్ద ఎత్తున హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

## బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో ఘనంగా సామూహిక వరలక్ష్మీ వ్రతం



**చౌటుప్పల్,విశాల భారతి:** పట్టణ కేంద్రంలోని భవానీ నగర్ లోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి ఆధ్వర్యంలో సామూహిక వరలక్ష్మీ వ్రతం అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. వేద పండితులు శ్రీ పెద్ది సుధాకర్ శర్మ వేద మంత్రోచ్చారణల మధ్య అమ్మవారి వ్రత కార్యక్రమాన్ని నిర్వహించారు. తమ సౌభాగ్యం నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మహిళా భక్తులు అమ్మవారిని వేడుకుంటూ వరలక్ష్మీ వ్రతాన్ని ఆచరించడం ఆనవాయితీ. ఈ సందర్భంగా వందలాది మంది మహిళా భక్తులు పాల్గొని సామూహికంగా వ్రతాన్ని జరుపుకున్నారు.వ్రతం అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ శ్రీమతి మొగుదాల పావని రమేష్‌గౌడ్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దేవాలయ కమిటీ చైర్మన్ బొబ్బిళ్ళ మురళి గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలో ధర్మకర్తలు వరకాల రవి గౌడ్, ఆవుల ఏసు యాదవ్, గుగులోతు అరుణ్ శంకర్ నాయక్, దాడి యశ్వంత్ రెడ్డి, ట్రినిటీ విద్యాలయాల ప్రిన్సిపల్ శ్రీమతి ఉజ్జిని మంజుల, పెద్ది స్వాతి కిషోర్ శర్మ, ఉప్పల కుసుమ, చింతల విజయలక్ష్మి, చింతల కరుణ, ఉప్పల దీపిక, పల్సర్ శ్రావణి, జక్కర్తి స్వాతి, దేవరపల్లి కరుణశ్రీ, దాచేపల్లి లక్ష్మి, దాచేపల్లి రమాదేవి, సింగరికొండ శైలజ, గర్దాసు లక్ష్మి, పారా అనసూయ, మిరియాల లక్ష్మీప్రియ, మొగుదాల వెంకటేష్‌గౌడ్, బొడ్డు రాజేందర్ రెడ్డి, కాసాని అయిలమ్మ, మునుకుంట్ల జయమ్మ, బడుగు గౌరీశ్వరి, బొబ్బిళ్ళ యశోద, చింతకింది ప్రవళిక, సుర్వి జంగమ్మ, రేగలగడ్డ శిరీష, సుర్వి నిఖిత, బాలగోని ప్రగతి తదితర మహిళా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## పారిశుధ్య పనులను పర్యవేక్షించిన వార్డు కౌన్సిలర్

- **గేదెను బయటకు తీసిన వైనం**

**విశాల భారతి, కామారెడ్డి**: కామారెడ్డి పట్టణంలోని 17 వార్డులో గేద పార్కి రాములు కళ్యాణమండపం సమీపంలో మాన్యువల్ లో పడిపోవడం జరిగింది. సమస్యను శుక్రవారం పరిశీలించిన వార్డ్ కౌన్సిలర్ లోలం శ్రీనివాస్ మున్సిపల్ శానిటేషన్ కార్మికులతో గేదెను బయటకు తీసుకురావడం జరిగింది. అదే విధంగా పారిశుధ్య పనులు కూడా నిర్వహించారు. అతి కష్టమైన పని సక్రమంగా నిర్వహించినందుకు కౌన్సిలర్ ను అశోక్ నగర్ వాసులు అభినందించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ ప్రశాంత్, జవాన్ ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు

# జీవో 97పై విద్యార్థుల సమరభేరి.. రద్దు చేసే వరకు పోరాటం ఆగదు!

- **పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే ఊరుకునేది లేదు**
- **కేసముద్రంలో రెండు గంటల పాటు భారీ రాస్తారోకో**
- **బీటెక్‌లో లాటరల్ ఎంట్రీ అవకాశాలు దెబ్బతీసే జీవోను ఉపసంహరించాలి**
- **పాలిటెక్నిక్ విద్యను నిర్వీర్యం చేసే నిర్ణయాలను వెంటనే వెనక్కి తీసుకోవాలి**
- **ప్రభుత్వం స్పందించకపోతే రాష్ట్రవ్యాప్త ఉద్యమం తప్పదు: విద్యార్థి సంఘాల హెచ్చరిక**




**మహబూబాబాద్ జిల్లా కేసముద్రం విశాల భారతి):** పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలిగించే జీవో నెంబర్ 97ను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు భగ్గుమన్నాయి. ఎస్ఎఫ్ఐ, డీఎస్ఏ, ఏబీవీపీ ఆధ్వర్యంలో పాలిటెక్నిక్ విద్యార్థులతో కలిసి కేసముద్రం మండల కేంద్రంలోని ఫ్లైఓవర్ వద్ద భారీ ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. దాదాపు రెండు గంటల పాటు ప్రధాన రహదారిపై విద్యార్థులు బైఠాయించడంతో రాకపోకలు స్తంభించాయి. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి పట్ల మధు, డీఎస్ఏ రాష్ట్ర కార్యదర్శి కామగోని శ్రావణ్, ఏబీవీపీ జిల్లా కన్వీనర్ జంగిలి ముకేశ్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దెబ్బతీసే జీవో నెంబర్ 97ను కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులకు మేలు చేయాల్సిన ప్రభుత్వం వారి విద్యా అవకాశాలను కుదించే నిర్ణయాలు తీసుకోవడం దారుణమని మండిపడ్డారు. జీవో నెంబర్ 97 అమలుతో పాలిటెక్నిక్ విద్యార్థులకు బీటెక్‌లో లాటరల్ ఎంట్రీ అవకాశాలు దెబ్బతినే పరిస్థితి ఏర్పడుతుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటూ సాంకేతిక విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులకు ఉన్నత విద్యకు మార్గాలను మూసివేయడం అన్యాయమన్నారు. పాలిటెక్నిక్ విద్యను బలోపేతం చేయాల్సిన ప్రభుత్వం అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. విద్యార్థుల భవిష్యత్తుతో ఆటలాడితే ఊరుకునేది లేదని విద్యార్థి సంఘాల నాయకులు హెచ్చరించారు. పాలిటెక్నిక్ కళాశాలలను కార్పొరేట్ సంస్థలకు అప్పగించే విధంగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందని ఆరోపించారు. జీవో నెంబర్ 97ను వెంటనే రద్దు చేసి విద్యార్థుల విద్యా హక్కులను కాపాడాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని, మండల స్థాయి ఆందోళనలను రాష్ట్రవ్యాప్త ఉద్యమంగా మారుస్తామని నాయకులు హెచ్చరించారు. జీవో 97 రద్దు అయ్యేంతవరకు పోరాటం ఆగదని, విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎంతటి ఉద్యమానికైనా సిద్ధమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి భానోత్ సింహాద్రి, నునావత్ గణేష్, సురేందర్, సందీప్, ప్రవీణ్, రాజేష్, తిరుమల, వైష్ణవి, పవన్, ప్రకాష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాకేష్ కుటుంబానికి అండగా డాక్టర్ ధారావత్ వీరన్న నాయక్




**కురవి విశాల భారతి:**

ఆపదలో ఉన్న కుటుంబానికి అండగా నిలిచి మానవత్వాన్ని చాటుకున్నారు రాష్ట్ర స్థాయి డాక్టర్ వింగ్స్ ప్రధాన కార్యదర్శి, టీపీసీసీ జనరల్ సెక్రటరీ (డాక్టర్స్ విభాగం) డాక్టర్ ధారావత్ వీరన్న నాయక్. కురవి మండలం మోదుగులగూడెం గ్రామానికి చెందిన దివంగత కుంట రాకేష్ కుటుంబాన్ని ఆయన పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. రాకేష్ కుటుంబ పరిస్థితిని తెలుసుకున్న డాక్టర్ ధారావత్ వీరన్న నాయక్, తన తండ్రి దివంగత ధారావత్ గోపా నాయక్ జ్ఞాపకార్థంగా కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. కుటుంబ సభ్యులను ఓదార్చి, కష్టకాలంలో వారికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. అవసరమైన సమయంలో తన వంతు సహాయ సహకారాలు అందించేందుకు ఎల్లప్పుడూ ముందుంటానని తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ ధారావత్ వీరన్న నాయక్ మాట్లాడుతూ, ఆపదలో ఉన్న కుటుంబాలను ఆదుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. మానవత్వం, సేవాభావంతో అవసరమైన వారికి సహాయం చేయడం ద్వారా సమాజంలో పరస్పర సహకారం మరింత బలపడుతుందని పేర్కొన్నారు. తన తండ్రి దివంగత ధారావత్ గోపా నాయక్ జ్ఞాపకార్థం రాకేష్ కుటుంబానికి సహాయం చేయడం ద్వారా ఆయన సేవా స్ఫూర్తిని కొనసాగిస్తున్నానని తెలిపారు. కుటుంబ సభ్యులు ధైర్యంగా ఉండాలని, భవిష్యత్తులో కూడా అవసరమైన సహాయం అందించేందుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చింతమల్ల ప్రవీణ్, గ్రామ పార్టీ అధ్యక్షులు అనుపత్తుల ఉపేందర్, ఉపసర్పంచ్ దయ్యాల శ్రీధర్, వార్డు సభ్యులు చిలక బత్తిని స్పందన కుమార్, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షులు కోడి రాములు, ఉపాధ్యక్షులు గడిల పుల్లయ్య, కార్యదర్శి కందిపాటి బాబు, దైద భద్రయ్య, యూత్ అధ్యక్షులు షేక్ మహబూబ్, ఉపాధ్యక్షులు కందిపాటి వీరన్న, మాద మల్లయ్య, బోయిన వీరేష్, శ్యామల అశోక్, చిన్నూరి వెంకన్న, కందిపాటి ఎల్లయ్య, కుంట ఎంకన్న, మాద శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.


**మానవత్వానికి ప్రతీకగా డాక్టర్ ధారావత్ వీరన్న నాయక్**

కష్టకాలంలో ఉన్న రాకేష్ కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థికంగా కాకపోయినా అవసరమైన నిత్యావసర సహాయాన్ని అందిస్తూ కుటుంబానికి ధైర్యం చెప్పిన డాక్టర్ ధారావత్ వీరన్న నాయక్ సేవాభావాన్ని గ్రామస్తులు అభినందించారు. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వమని పలువురు పేర్కొన్నారు.

## బీజేపీ ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడిగా పిల్ల బుచ్చయ్య నియామకం


**ఘనంగా సన్మానించిన కడారి కల్పన ఐలయ్య యాదవ్**

**చౌటుప్పల్,విశాల భారతి:**



భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపాలిటీ సీనియర్ నాయకులు, లింగోజిగూడెం మాజీ ఉప సర్పంచ్ పిల్ల బుచ్చయ్య ని ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమించిన సందర్భంగా చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు శ్రీమతి కడారి కల్పనా ఐలయ్య యాదవ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లింగోజిగూడెం గ్రామ ప్రజలకు చేసిన సేవలను గుర్తించి పార్టీ అధిష్టానం ఆయనకు ఈ బాధ్యతను అప్పగించిందని తెలిపారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. జిల్లా కమిటీ మాజీ ఉపాధ్యక్షులు, సీనియర్ నాయకులు రమణగోని శంకరయ్య మాట్లాడుతూ.. ఎస్సీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులుగా నియమితులైన పిల్ల బుచ్చయ్య పార్టీ బలోపేతానికి, ప్రజా సేవకు కృషి చేయాలని సూచించారు. అనంతరం పిల్ల బుచ్చయ్య మాట్లాడుతూ.. తనను ఈ పదవికి నియమించినందుకు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి కి, జిల్లా అధ్యక్షులు శ్రీ నాగం వర్షిత్ రెడ్డి కి, ఎస్సీ మోర్చా జిల్లా అధ్యక్షులు బాకి నరసింహ కి హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని అన్నారు. ఈ కార్యక్రమంలో 2వ వార్డు కౌన్సిలర్ పోలపల్లి లక్ష్మీ ముత్తయ్య, బూత్ అధ్యక్షులు బాతురాజు ప్రవీణ్, సీనియర్ నాయకులు పర్నె అంజిరెడ్డి, రమణగోని నరసింహ, తూర్పునూరి నరసింహ, ఊదరి రంగయ్య, ఎర్రగోని మల్లేశం, పోలపల్లి భాస్కర్, ఎర్ర నరసింహ, పిల్ల యాదయ్య, పిల్ల శ్రీకాంత్, పిల్ల సురేష్, పిల్ల శ్రీధర్, పిల్ల కోయిల గూడెం రవిచంద్ర, శ్రీశైలం, గుండపల్లి వెంకటరెడ్డి, రమేష్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు.

## కొండ్రు వసంత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే జారే



**విశాలభారతి, అశ్వారావుపేట :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం సీతారామాపురం (పాతూరు) గ్రామంలో ఇటీవలే మరణించిన కొండ్రు వసంత నివాసానికి వెళ్లి, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం మాదారం గ్రామ ప్రజలు తమ గ్రామంలోని పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లగా, వారి సమస్యలను ఓపికగా విన్న ఎమ్మెల్యే వాటిని తక్షణమే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

## బీర్షెట్టిగూడెంలో వీఓ భవనం, ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన



**మరిపెడ విశాల భారతి:** బిరి శెట్టి గూడెం గ్రామపంచాయతీ పరిధిలో నిర్మిస్తున్న వీఓ భవనం, ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను మండల పరిషత్ అభివృద్ధి అధికారి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించి, నాణ్యతా ప్రమాణాలు పాటిస్తూ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత సిబ్బందికి సూచించారు.అనంతరం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను పరిశీలించి లబ్ధిదారులతో మాట్లాడారు. ఇళ్ల నిర్మాణ పనులు, ప్రభుత్వ నిబంధనల మేరకు చేపడుతున్నారా అనే విషయాలను అడిగి తెలుసుకున్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాల ఫలాలు అందేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ అధికారులు, సిబ్బంది, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ & విజిలెన్స్ సభ్యులు గొల్లపల్లి రజనీకాంత్‌కు ఘన సన్మానం



**కురవి విశాల భారతి:** ఎస్సీ, ఎస్టీ మానిటరింగ్ & విజిలెన్స్ సభ్యులుగా నియమితులైన గొల్లపల్లి రజనీకాంత్‌ను డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సామాజిక మాధ్యమాల సమన్వయకర్త కొర్ని అనిల్, మహబూబాబాద్ జిల్లా రజక సంఘం అధ్యక్షులు చెన్నూరు వెంకన్న మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బలపాల గ్రామంలోని రజనీకాంత్ నివాసానికి వెళ్లిన వారు ఆయనను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల హక్కుల పరిరక్షణ, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల సమస్యల పరిష్కారం కోసం మానిటరింగ్ & విజిలెన్స్ సభ్యుడిగా మరింత సమర్థవంతంగా పనిచేయాలని ఆకాంక్షించారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, ఎస్సీ, ఎస్టీ వర్గాలకు అందాల్సిన హక్కులు, సంక్షేమ పథకాలు సక్రమంగా అందేలా కృషి చేయాలని వారు కోరారు. రజనీకాంత్‌కు అప్పగించిన బాధ్యతలు సామాజికంగా ఎంతో కీలకమైనవని, ఆయన సేవల ద్వారా బాధిత వర్గాలకు న్యాయం చేకూరుతుందని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గొల్లపల్లి రజనీకాంత్‌ను అభినందిస్తూ పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## హెచ్ సియులో బహుజన విద్యార్థుల ఫ్రంట్ నూతన కమిటీ ఎన్నిక

**ఏకగ్రీవంగా ఎన్నికైన నూతన నాయకత్వం**




**సైబరాబాద్ విశాల భారతి:** హైదరాబాద్ విశ్వవిద్యాలయంలో బహుజన విద్యార్థుల ఫ్రంట్ నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కన్వీనర్ గా ముద్దం నవీన్, సహ కన్వీనర్ గా జన్ను శ్యామ్, అధ్యక్షుడిగా గోవు మల్లేష్ ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షులుగా కరింక, సుష్మిత, ప్రధాన కార్యదర్శులుగా రాగ మాధురి, స్నేహ, సంయుక్త కార్యదర్శులుగా చారకొండ స్వాతి, కురిమిల్ల యశ్వంత్, సాంస్కృతిక కార్యదర్శులుగా జి.కె. మోహన్, అఖిల, నిర్వహణ కార్యదర్శిగా మాదిరాజు నరేష్, కోశాధికారిగా మనీషా నియమితులయ్యారు.ఈ సందర్భంగా కన్వీనర్ ముద్దం నవీన్ మాట్లాడుతూ బహుజన మహనీయుల ఆశయ సాధనే లక్ష్యంగా తమ సంఘం పనిచేస్తుందన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, కాన్షీరాం ఆలోచనలను స్మరించుకుంటూ బహుజన విద్యార్థులను సంఘటితం చేస్తామని తెలిపారు.కార్యక్రమంలో జోగు రమేష్, చిలుక హరీష్, అసుర పరశు, అంజి ఎర్రోళ్ల, జిల్లా దివాకర్ తదితరులు నూతన కమిటీకి అభినందనలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థులను ఐక్యం చేస్తూ సమానత్వం, సామాజిక న్యాయం కోసం నూతన నాయకత్వం కృషి చేయాలని సూచించారు.

## ఓఆర్ఆర్‌పై ఘోర రోడ్డు ప్రమాదం.. కార్మికుడు మృతి

**రాజేంద్రనగర్, విశాల భారతి:** శంషాబాద్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని పెద్దగోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 15 సమీపంలో శుక్రవారం ఉదయం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ కార్మికుడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోలీసుల వివరాల ప్రకారం.. నాగారం గ్రామానికి చెందిన నెమలిగారి నవీన్‌రాజ్ (48) గత కొంతకాలంగా అబిటేజ్ ఎంటర్‌ప్రైజెస్‌లో కార్మికుడిగా పనిచేస్తున్నాడు. రోజువారీ పనుల్లో భాగంగా శుక్రవారం ఉదయం సుమారు 9 గంటల సమయంలో ఇంటి నుంచి బయలుదేరిన నవీన్‌రాజ్ పెద్దగోల్కొండ ఓఆర్ఆర్ ఎగ్జిట్ నంబర్ 15 సమీపంలో డివైడర్‌పై ఉన్న చెట్లకు గార్డెనింగ్ పనులు చేసేందుకు వెళ్లాడు. సుమారు 9.20 గంటల సమయంలో తుక్కుగూడ నుంచి గచ్చిబౌలి వైపు వెళ్లే మార్గంలో ప్రమాద సూచిక కోన్లు ఏర్పాటు చేస్తున్న సమయంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన కియా కారు ఢీకొట్టినట్లు పోలీసులు తెలిపారు. ఈ ప్రమాదంలో నవీన్‌రాజ్‌కు ఎడమ చేయి, ఎడమ కాలు విరగడంతో పాటు తలకు తీవ్ర గాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న ఆయన భార్య నెమలిగారి అండాలు సంఘటనా స్థలానికి చేరుకుని భర్త మృతదేహాన్ని చూసి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రమాదానికి కారణమైన కియా కారు (టీజీ 07 ఏపీ 6558)ను ఇందుకూరి వెంకట శివ ప్రణీత్ వర్మ (23) నడుపుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అతివేగం, అజాగ్రత్త, నిర్లక్ష్యంగా వాహనం నడిపి ప్రమాదానికి కారణమైనట్లు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ మేరకు శంషాబాద్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కురవి మండల ST సెల్ అధ్యక్షుడిగా భూక్యా గోపా నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

- 30 ఏళ్ల కాంగ్రెస్ సేవకు దక్కిన గౌరవం
- కీలక బాధ్యతలు అప్పగించిన అధిష్ఠానం
- నియామక పత్రం అందుకున్న గోపా నాయక్
- నాయకులు, కార్యకర్తల అభినందనలు







**మహబూబాబాద్ జిల్లా, విశాల భారతి:**

కురవి మండల కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా, పార్టీకి మూడు దశాబ్దాలుగా అంకితభావంతో సేవలందిస్తున్న బంగారిగూడెం గ్రామపంచాయతీకి చెందిన భూక్యా గోపా నాయక్కు అరుదైన గౌరవం దక్కింది. కురవి మండల కాంగ్రెస్ ఎస్టీ సెల్ అధ్యక్షుడిగా గోపా నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్ ఆదేశాల మేరకు గోపా నాయక్‌ను ఈ కీలక బాధ్యతకు ఎంపిక చేశారు. పార్టీ కోసం గత 30 సంవత్సరాలుగా నిరంతరం శ్రమిస్తూ, కాంగ్రెస్ సిద్ధాంతాలకు కట్టుబడి, గ్రామీణ స్థాయిలో పార్టీ బలోపేతానికి విశేష కృషి చేసిన గోపా నాయక్ సేవలను గుర్తించి ఈ పదవి అప్పగించడం పట్ల కాంగ్రెస్ శ్రేణుల్లో హర్షం వ్యక్తమవుతోంది.

**మూడు దశాబ్దాల సేవకు దక్కిన గుర్తింపు.**

కాంగ్రెస్ పార్టీ కోసం ఎలాంటి పదవిని ఆశించకుండా, పార్టీ కార్యకర్తగా, నాయకుడిగా నిరంతరం పనిచేస్తూ వచ్చిన గోపా నాయక్‌కు మండల స్థాయిలో ఎస్టీ సెల్ అధ్యక్ష బాధ్యతలు అప్పగించడం ఆయన సేవలకు దక్కిన సముచిత గౌరవంగా పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. ఈ సందర్భంగా గోపా నాయక్ మాట్లాడుతూ, తనపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పగించిన పార్టీ పెద్దలకు కృతజ్ఞతలు తెలిపారు. ఎస్టీ వర్గాల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకెళ్లడంతో పాటు, మండలంలో కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆయన తెలిపారు.


DCC ST CELL CONGRESS COMMITTEE
(ST) DEPARTMENT
BANOTH PRASAD NAIK
APPOINTMENT LETTER

**పార్టీ పెద్దల ఆశీర్వాదంతో బాధ్యతలు.**

డోర్నకల్ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ డాక్టర్ రామచంద్ర నాయక్, డీసీసీ అధ్యక్షురాలు డాక్టర్ ఉమా మురళి నాయక్, ఎంపీ పోరిక బలరాం నాయక్, మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్, డీసీసీ ఉపాధ్యక్షులు బండి శ్రీను, డీసీసీ జనరల్ సెక్రటరీ వేణుగోపాల్ రెడ్డి, డీసీసీ కోశాధికారి గార్లపాటి వెంకటరెడ్డి, డీసీసీ సెక్రటరీ రామునాయక్, కురవి మండల అధ్యక్షులు బాలగాని శ్రీను, మాజీ అధ్యక్షులు అంబటి వీరభద్రం తదితరుల ఆశీర్వాదంతో తనకు ఈ బాధ్యత దక్కిందని గోపా నాయక్ పేర్కొన్నారు.

**నియామక పత్రం అందుకున్న గోపా నాయక్**

శుక్రవారం మహబూబాబాద్ డీసీసీ క్యాంప్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో మహబూబాబాద్ జిల్లా ఎస్టీ సెల్ అధ్యక్షులు బానోత్ ప్రసాద్ నాయక్ చేతుల మీదుగా భూక్యా గోపా నాయక్ అధికారికంగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు, కార్యకర్తలు గోపా నాయక్‌ను అభినందించి, ఆయన నాయకత్వంలో కురవి మండలంలో ఎస్టీ సెల్ మరింత చురుగ్గా పనిచేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ జనరల్ సెక్రటరీ డాక్టర్ వీరన్న నాయక్, సీనియర్ నాయకులు డాక్టర్ కరుణాకర్, లూనావత్ విజయ్, పెద్దతండా సర్పంచ్ జ్యోతి నరేందర్, బి. శివ తదితరులు పాల్గొన్నారు. మూడు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీకి అంకితభావంతో సేవలందించిన భూక్యా గోపా నాయక్‌కు కీలక బాధ్యతలు దక్కడంతో కురవి మండల కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహం నెలకొంది.

## మణికొండలో రక్షిత భూములపై మళ్లీ ఆక్రమణ యత్నాలు

**హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసిన కాలనీ ప్రతినిధులు**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** మణికొండలో హైడ్రా ఆధ్వర్యంలో గతంలో రక్షించబడిన భూముల్లోకి కొందరు వ్యక్తులు మళ్లీ ప్రవేశించి ఆక్రమణలకు పాల్పడేందుకు ప్రయత్నిస్తున్నారని ఫెడరేషన్ ఆఫ్ ఆల్ కాలనీస్ ఆర్‌డబ్ల్యూఏస్ ఆఫ్ మణికొండ ప్రతినిధులు తెలిపారు. తిరుమల హిల్స్, వెంకటేశ్వర కాలనీ ప్రాంతాల్లో రక్షిత భూముల పరిరక్షణకు మరింత పటిష్టమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ హైడ్రా కమిషనర్ రంగనాథ్‌ను కలిసి పరిస్థితిని వివరించారు. కాలనీ వాసులు వివరించిన సమస్యలను కమిషనర్ రంగనాథ్ సావధానంగా విని, రక్షిత భూముల విషయంలో ఎలాంటి ఆక్రమణలకు తావులేకుండా తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. సంబంధిత ప్రాంతాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, పరిస్థితిపై తగిన చర్యలు చేపట్టాలని హైడ్రా సీనియర్ ఇన్‌స్పెక్టర్లను ఆదేశించారు. దీంతో రక్షిత భూముల విషయంలో హైడ్రా అధికారులు ప్రత్యేక దృష్టి సారించనున్నట్లు స్పష్టమైంది. అదేవిధంగా హైడ్రా రక్షణలో ఉన్న భూమిలో ప్రజలకు, కాలనీ వాసులకు ఉపయోగపడేలా పార్కును అభివృద్ధి చేయాలని ప్రతినిధులు కమిషనర్‌ను కోరారు. ఈ ప్రతిపాదనపై రంగనాథ్ సానుకూలంగా స్పందించి, పార్కు అభివృద్ధి అంశాన్ని పరిశీలిస్తామని తెలిపారు. రక్షిత భూములను భవిష్యత్తులోనూ ఆక్రమణలకు గురికాకుండా కాపాడటంతో పాటు ప్రజా అవసరాలకు వినియోగించేలా చర్యలు తీసుకోవాలని ప్రతినిధులు కోరారు. మణికొండలో ప్రభుత్వ పరిరక్షణలోకి వచ్చిన భూముల విషయంలో ఎటువంటి రాజీ లేకుండా వ్యవహరించాలని, ఆక్రమణ యత్నాలను ప్రారంభ దశలోనే అడ్డుకోవాలని కాలనీ వాసులు విజ్ఞప్తి చేశారు. ప్రజల ప్రయోజనాలను, కాలనీల అభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని తమ ప్రయత్నాలు నిరంతరం కొనసాగుతాయని ఫెడరేషన్ అధ్యక్షుడు అర్వపల్లి వంశీ తెలిపారు. ఈ సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు అర్వపల్లి వంశీతో పాటు తిరుమల హిల్స్ కాలనీ అధ్యక్షుడు డాక్టర్ పి. అవినాష్, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, కోశాధికారి సుభాష్, కాలనీ వాసి రంగాచారి పాల్గొన్నారు. రక్షిత భూముల పరిరక్షణకు హైడ్రా కమిషనర్ సానుకూలంగా స్పందించడంపై వారు కృతజ్ఞతలు తెలిపారు.

## విద్యా వ్యవస్థను కాపాడాలి

**విద్యాశాఖ మంత్రిని వెంటనే నియమించాలి: ఆమ్ ఆద్మీ పార్టీ**




**ముషీరాబాద్, విశాల భారతి:** తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో ఉందని వెంటనే విద్యాశాఖ మంత్రిని నియమించి విద్యావ్యవస్థను కాపాడాలని ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ హేమ సుదర్శన్ జిల్లోజు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం లిబర్టీలోని ఆ పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆమె మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలల మూసివేత విద్యార్థుల డ్రాప్ అవుట్ పై ప్రభుత్వం సమగ్ర సమీక్ష చేయాలని కోరారు. మరోపక్క ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో పాటు బెంచీలు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యుత్, మధ్యాహ్నం భోజనం, ఆట స్థలాలు, ల్యాబ్లు, లైబ్రరీలు, సురక్షితమైన భవనాలు వంటి కనీస సౌకర్యాలు కూడా లేకపోవడం ఆందోళన కలిగిస్తుందన్నారు. పాఠశాలలను నిర్లక్ష్యం చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో ఆంజనేయులు, మల్లికార్జున్, దుర్గ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## తెల్లాపూర్‌లో 25 రోజులు ట్రాఫిక్ ఆంక్షలు

**నేటి నుంచి ఎస్బీఐ బ్యాంక్–ఎంఎం వైన్ మార్ట్ వరకు వన్‌వే మూసివేత**

**సైబరాబాద్ విశాల భారతి:** నల్లగండ్ల-తెల్లాపూర్ రోడ్డులో వర్షపు నీరు నిలిచే సమస్యకు శాశ్వత పరిష్కారం కోసం స్టార్మ్‌వాటర్ డ్రైన్, ఆర్‌సీసీ పైప్‌లైన్ పనులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో ఆగస్టు 22 నుంచి 25 రోజుల పాటు ఎస్బీఐ బ్యాంక్ నుంచి ఎంఎం వైన్ మార్ట్ వరకు వన్‌వేను మూసివేస్తున్నట్లు సైబరాబాద్ ట్రాఫిక్ డీసీపీ 1 రాహుల్ హెగ్డే తెలిపారు. ఎస్బీఐ యూటర్న్ నుంచి ఎంఎం వైన్స్ యూటర్న్ వరకు సుమారు 300 మీటర్ల మేర వాహనాలను ఎదురువైపు రోడ్డులో మళ్లిస్తుండటంతో ట్రాఫిక్ నెమ్మదించే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఈ ఆంక్షల దృష్ట్యా వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని అధికారులు సూచించారు. నల్లగండ్ల నుంచి తెల్లాపూర్, ఉస్మాన్‌నగర్, ఓఆర్ఆర్ ఎగ్జిట్ 2 వైపు వెళ్లేవారు నియోమాల్, గోపన్‌పల్లి, ఏలియన్స్ జంక్షన్, ఉస్మాన్‌నగర్, కొల్లూర్ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. తెల్లాపూర్ నుంచి ఆర్‌సీపురం వైపు వెళ్లే వాహనదారులు తెల్లాపూర్ సర్కిల్, సాయిబాబా టెంపుల్, రైల్వే అండర్‌బ్రిడ్జి, ఓల్డ్ ఎంఐజీ మార్గాన్ని ఉపయోగించాలి. కొల్లూర్, ఉస్మాన్‌నగర్ నుంచి గచ్చిబౌలి వెళ్లేవారు ఏలియన్స్ జంక్షన్, మైహోమ్ సయుక్, గోపన్‌పల్లి, గౌలిదొడ్డి, విప్రో సర్కిల్, ఐఐటీ జంక్షన్ మీదుగా ప్రయాణించి సహకరించాలని సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు కోరారు.

## ఘనంగా రాగం సుజాత యాదవ్ దశదినకర్మ

**నివాళులర్పించిన ప్రముఖులు**



**శేరిలింగంపల్లివిశాల భారతి:** తెలంగాణ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ బోర్డు మాజీ చైర్‌పర్సన్, సామాజిక సేవకురాలు కీ.శే. రాగం సుజాత యాదవ్ దశదినకర్మ గురువారం నల్లగండ్లలోని ఆమె స్వగృహంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ, మాజీ ఎంపీలు వి.హన్మంత్‌రావు, గడ్డం రంజిత్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు భిక్షపతి యాదవ్, క్రాంతికిరణ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జగదీశ్వర్‌గౌడ్, బీజేపీ నేత రవికుమార్‌యాదవ్, చందానగర్ సీఐ శ్రీధర్ తదితరులు హాజరై సుజాత యాదవ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో పాటు కుటుంబ సభ్యులు అనిరుధ్, అభిషేక్ యాదవ్‌లను పరామర్శించి సానుభూతి తెలిపారు. మహిళా సాధికారత, పేదల సంక్షేమం కోసం సుజాత యాదవ్ చేసిన సేవలు చిరస్మరణీయమని పలువురు కొనియాడారు.

## పాల్వంచ మండల రైతు నాయకులు పోలెబోయిన కన్నయ్య మృతి పట్ల సంతాపం తెలిపిన: కొత్వాల



**పాల్వంచ విశాల భారతి:** పాల్లంచ మండల దంతెలబోర గ్రామానికి చెందిన రైతు నాయకులు పోలెబోయిన కన్నయ్య అనారోగ్యంతో మరణించారు శుక్రవారం దంతెలబోర లోని ఆయన స్వగృహంలో భౌతిక కాయానికి డి.సి.ఎం.ఎస్ మాజీ ఛైర్మన్, రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ డైరెక్టర్, పాల్వంచ సొసైటీ అధ్యక్షులు కొత్వాల శ్రీనివాస రావు తో పాటు కాంగ్రెస్ నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మరణం రైతాంగానికి తీరని లోటు అని అన్నారు. ఆయన మృతితో దంతెలబోర ప్రాంతం మంచి రైతు నాయకుణ్ణి కోల్పోయిందని కొత్వాల అన్నారు. కన్నయ్య కుమారుడు పోలెబోయిన నందిరాజు, కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, గంధం నర్సింహారావు, మాజీ ఎం.పీ.టీ.సి పోలెబోయిన వీర్రాజు, మాజీ సర్పంచ్ లు తెల్లం మల్లేష్,తెల్లం అలివేలు తదితరులు పాల్గొన్నారు. పెద్దమ్మ గుడి శానిటరీ వర్కర్ లింగంపల్లి వెంకటేశ్వర్లు మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల: పెద్దమ్మ దేవాలయంలో శానిటరీ వర్కర్‌గా పనిచేస్తున్న లింగంపల్లి వెంకటేశ్వర్లు అనారోగ్యంతో మరణించారు. శుక్రవారం పాల్లంచ మండలం పరిధిలోని కేశవాపురం గ్రామంలో ఆయన భౌతిక కాయానికి కొత్వాల పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతి, సంతాపం తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు యర్రంశెట్టి ముత్తయ్య, కొండం వెంకన్న గౌడ్, గంధం నర్సింహారావు, గంధం.వెంగళరావు, గంధం సతీష్, తదితరులు పాల్గొన్నారు.

## నటి మోడల్ చైతన్య ప్రియకు జ్యూరీ అవార్డు



**ముషీరాబాద్, విశాల భారతి:** నటి మోడల్ చైతన్య ప్రియకు వెండితెర ఓటిపి అవార్డ్స్ 2025 2026 స్పెషల్ జ్యూరీ అవార్డు వరించింది. వినోద రంగంలో నటిగా మోడల్ గా తన ప్రయాణాన్ని కొనసాగిస్తున్న చైతన్య ప్రియకు తొలి ప్రధాన అవార్డు గుర్తింపు కావడం విశేషం. విజయవాడలోని ఏ ప్లస్ కన్వెన్షన్ సెంటర్లో వివి ఎంటర్టైన్మెంట్ ఆధ్వర్యంలో సినీ టెలివిజన్ ఓటిటి రంగాలకు చెందిన పలువురు ప్రముఖులు కళాకారులు ప్రతిభావంతుల సమక్షంలో అవార్డ్స్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా అవార్డు అందుకున్న చైతన్య ప్రియ మాట్లాడుతూ ఈ అవార్డు నా ప్రయాణానికి ముగింపు కాకుండా ఒక కొత్త అధ్యాయానికి ప్రారంభంగా భావిస్తున్నానని తెలిపారు. నటిగా మరింత ఎదగాలని విభిన్నమైన పాత్రలు చేయాలని నాకు సవాల్గా నిలిచే మంచి కథలు ప్రాజెక్టులలో భాగం కావాలని కోరుకుంటున్నాను అని చెప్పారు.

## ధర్మ రక్షణ సభకు కరపత్రం ఆవిష్కరణ

**29న ఎల్‌బీనగర్‌లో ధర్మ రక్షణ సభ**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్ మెట్ :** స్వదేశం, స్వధర్మం, స్వసంస్కృతి పరిరక్షణ లక్ష్యంగా ఈ నెల 29న చింతలకుంటలోని ప్రలవి గార్డెన్‌లో నిర్వహించనున్న ధర్మ రక్షణ సభకు సంబంధించిన కరపత్రాలను వనస్థలిపురం ఎఫ్‌సీఐ కాలనీలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా బీజేపీ అధ్యక్షుడు వనిపల్లి శ్రీనివాస్‌రెడ్డి, హయత్‌నగర్ మాజీ కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి పాల్గొని కరపత్రాలను ఆవిష్కరించారు. ధర్మం, సంస్కృతి, సంప్రదాయాల పరిరక్షణ కోసం నిర్వహిస్తున్న ధర్మ రక్షణ సభను విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు. సామూహిక ఉత్సవాల ద్వారా హిందూ సమాజాన్ని సంఘటితం చేస్తూ సామాజిక సమరసతను చాటాలని, హిందూ సంఘటన శక్తిని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు. ఈ నెల 29న సాయంత్రం 4 గంటలకు చింతలకుంటలోని ప్రలవి గార్డెన్‌లో ధర్మ రక్షణ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్‌బీనగర్ గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు పురుషోత్తం రెడ్డి, ప్రదీప్ రెడ్డి, నవీన్, వెంకన్న, బీజేపీ డివిజన్ ప్రధాన కార్యదర్శి గోవింద చారి, మహిళా అధ్యక్షురాలు పార్వతి, నాయకులు శ్రీధర్‌రెడ్డి, మహిళా నాయకులు సుజాత పాల్గొన్నారు.

## ఆలయ భూముల రక్షణకు కలసిరండి

**కబ్జాలను అడ్డుకునేందుకు సంతకాల సేకరణకు శ్రీకారం**

**కుత్బుల్లాపూర్ విశాల భారతి:** శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించేందుకు భక్తుల నుంచి సంతకాల సేకరణ చేపట్టనున్నారు. శనివారం ఉదయం 8:30 నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు, సాయంత్రం ఐదు నుంచి రాత్రి ఎనిమిది గంటల వరకు ఈ కార్యక్రమం కొనసాగుతుందని దేవాలయ భూముల పరిరక్షణ కమిటీ తెలిపింది.దేవాలయానికి వచ్చే భక్తులు సంతకాల కార్యక్రమంలో పాల్గొని, దేవాలయ భూముల పరిరక్షణకు తమ మద్దతు తెలపాలని కమిటీ సభ్యులు కోరారు. రాజకీయాలకు అతీతంగా ప్రజలంతా ఏకమై దేవాలయ పరిసరాలను అభివృద్ధి చేసి, జగద్గిరిగుట్టను ప్రముఖ పుణ్యక్షేత్రంగా తీర్చిదిద్దేందుకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## వ్యవసాయ రంగంలో యంత్రీకరణకు పెద్దపీట

**తక్కువ శ్రమతో అధిక దిగుబడులే లక్ష్యం: వీసీ**



**రాజేంద్రనగర్, విశాల భారతి :** భవిష్యత్‌లో వ్యవసాయ రంగంలో యంత్రీకరణ తప్పనిసరి కానుందని కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డా. డి. రాజిరెడ్డి అన్నారు. రాజేంద్రనగర్‌లోని కూరగాయల పరిశోధనా కేంద్రంలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. యంత్రీకరణ పెద్ద స్థాయి వ్యవసాయానికే పరిమితం కాకుండా కూరగాయల పంటలు, పండ్ల తోటల్లోనూ విస్తృతంగా వినియోగంలోకి వస్తోందన్నారు. ఆధునిక ప్లాంటర్లు, ట్రాన్స్‌ప్లాంటర్లతో నాట్లు సమానంగా, వేగంగా వేయడం ద్వారా రైతుల శ్రమ తగ్గడంతో పాటు దిగుబడులు పెరిగే అవకాశం ఉందన్నారు. యాంత్రిక వీడర్లు, పవర్ టూల్స్ వినియోగంతో కలుపు నియంత్రణ సులభతరమవుతుందని, రసాయనాలపై ఆధారపడటం తగ్గుతుందని తెలిపారు. ప్రెసిషన్ స్ప్రేయర్లు, డ్రోన్ల ద్వారా ఎరువులు, పంట సంరక్షణ మందులను అవసరమైన ప్రాంతాల్లోనే లక్ష్యపూర్వకంగా పిచికారీ చేయవచ్చన్నారు. దీంతో మందుల వృథా తగ్గడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు దోహదపడుతుందని పేర్కొన్నారు. స్మార్ట్ సెన్సర్లు, డ్రోన్లు, డిజిటల్ పరికరాల ద్వారా పంట పెరుగుదల, నేల ఆరోగ్యం, పురుగుల ఉధృతి వంటి అంశాలపై తక్షణ సమాచారం పొందవచ్చన్నారు. కాలానుగుణ, వాతావరణ అనుకూల వ్యవసాయానికి ఆధునిక సాంకేతికతలు ఎంతో కీలకమని డా. రాజిరెడ్డి పేర్కొన్నారు. రైతులు, పరిశోధకులు, విద్యార్థులు యంత్రీకరణలో మెళకువలను నేర్చుకుని ఆచరణలో పెట్టడం ద్వారా స్థిరమైన ఉద్యాన అభివృద్ధి సాధ్యమవుతుందని సూచించారు. కార్యక్రమంలో ఎక్స్ మెషిన్ కంపెనీ ప్రతినిధి త్రివిక్రమ్ పలు రకాల రోబోటిక్ యంత్రాలను ప్రదర్శించి, వాటి పనితీరు, వినియోగ విధానాలను వివరించారు.

## అదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను వెంటనే పునర్దించాలి




**తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం**

**ముషీరాబాద్, విశాల భారతి:**

అదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను వెంటనే పునర్దించాలని తెలంగాణ అధ్యయన సమాలోచన కేంద్రం డిమాండ్ చేసింది. ఈ మేరకు శుక్రవారం బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో కేంద్రం టాస్క్ ఆధ్వర్యంలో శ్రీనివాస్ అధ్యక్షతన సీసీఐ పునరుద్దీకరణ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల బాధ్యత అనే అంశంపై రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం హాజరై మాట్లాడుతూ అదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను వెంటనే తెరిపించాలనే డిమాండ్కు ఉద్యమానికి తన పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. అదిలాబాద్ జిల్లా నుంచి ప్రభావిత నాయకత్వం ఎదగక పోవడంతో రాజకీయ సంకల్పంతో చేయవలసిన పనుల్లో వెనుకబడి పోతున్నారని తెలిపారు. సిమెంటు పరిశ్రమ పునర్దించడానికి అవసరమైన సహా సహకారాలు అందిస్తూ రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచుతామని చెప్పారు. సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ మాట్లాడుతూ 6000 మందికి ఉద్యోగ అవకాశాలు 10,000 మందికి పరోక్షంగా ఉపాధి అవకాశాలు కల్పించే ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను వెంటనే పునర్దించాలని డిమాండ్ చేశారు. ప్రొఫెసర్ కె నాగేశ్వరరావు మాట్లాడుతూ అదిలాబాద్ సిమెంట్ పరిశ్రమ ఏర్పాటుకు అన్ని రకాల సౌకర్యాలు వనరులు ఉన్నాయని ఇతర ప్రాంతాల్లో పోలిస్తే అతి చౌకగా ఇక్కడ సిమెంట్ ఉత్పత్తి చేయవచ్చని వివరించారు. మాజీ మంత్రి జోగు రామన్న మాట్లాడుతూ గత 12 సంవత్సరాలుగా ఆదిలాబాద్ సిమెంట్ పరిశ్రమను పునర్దించడానికి నిరంతరంగా పనిచేస్తున్నానని కానీ కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఇప్పటికీ ఈ విషయంలో స్పందించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ఎప్పుడు తెలంగాణ పైన కక్షపూరితంగానే వ్యవరిస్తుందని తెలిపారు. విభజన చట్టం ద్వారా వచ్చిన ఏ ఒక్క హామీ నెరవేర్చకుండా తెలంగాణ ప్రజలకు అన్యాయం చేస్తున్నారని మండిపడ్డారు. జస్టిస్ చంద్రకుమార్ మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవసాయ అభివృద్ధి చెందాలంటే ప్రజలకు ఆదాయాలు కొనుగోలు శక్తి పెరగాలని దానికోసం ప్రభుత్వాలు ప్రణాళికలు వేయాలని సూచించారు. ఈ సమావేశంలో రూబీ స్టీవెన్ సన్, కారం రవీందర్ రెడ్డి, రవీందర్ యాదవ్, చలపతిరావు, నందిరామయ్య, జోజి రెడ్డి, నవీన్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు గట్టి బందోబస్తు.. నిమజ్జనంపై అధికారుల పకడ్బందీ ప్రణాళిక




**రాజేంద్రనగర్,విశాల భారతి**

రాబోయే గణేష్ చతుర్థి ఉత్సవాలు, గణేష్ విగ్రహాల ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాలను ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు శంషాబాద్ జోన్ జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అన్ని శాఖల అధికారులు, గణేష్ ఉత్సవ కమిటీల ప్రతినిధులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. జోనల్ కమిషనర్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో ఉత్సవాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. పోలీస్ శాఖ ఆధ్వర్యంలో ట్రాఫిక్ నియంత్రణ, ప్రజల రద్దీ నిర్వహణ, శాంతిభద్రతలు, ఊరేగింపు మార్గాల నిర్వహణతో పాటు కీలక ప్రాంతాల్లో పోలీస్ బందోబస్తుపై చర్చించారు. జీహెచ్ఎంసీ ఇంజినీరింగ్, పారిశుద్ధ్య విభాగాలు రహదారుల మరమ్మతులు, పారిశుద్ధ్య నిర్వహణ, పరిశుభ్రత, విద్యుత్ దీపాల ఏర్పాటు, నిమజ్జన ప్రాంతాల్లో అవసరమైన సౌకర్యాలు, వ్యర్థాల తొలగింపు, నిమజ్జనం అనంతరం పరిసరాల శుభ్రతపై చేపట్టాల్సిన చర్యలను వివరించాయి. జలమండలి, నీటిపారుదల శాఖ అధికారులు నిమజ్జన ప్రదేశాల్లో నీటి వనరుల భద్రత, నీటి లభ్యత, భక్తులు మరియు ప్రజల రక్షణకు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై సూచనలు చేశారు. విద్యుత్ శాఖ అధికారులు ఊరేగింపు మార్గాలు, నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ తీగలు, స్తంభాలను తనిఖీ చేసి ప్రమాదకరంగా ఉన్న విద్యుత్ లైన్లను సరిచేయాలని సూచించారు. తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు, విద్యుత్ దీపాల ఏర్పాట్లు చేపట్టడంతో పాటు గణేష్ విగ్రహాలు విద్యుత్ తీగలకు తగినంత దూరంలో ఉండేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా సిబ్బందిని అందుబాటులో ఉంచాలని సూచించారు. ఈ సమావేశానికి శంషాబాద్ డీసీపీ రాజేష్, శంషాబాద్ ట్రాఫిక్ జోన్ డీసీపీ రాహుల్ హెగ్డే, శాంతిభద్రతలు, ట్రాఫిక్ విభాగాల ఏసీపీలు, పోలీస్ స్టేషన్ అధికారులతో పాటు ఇంజినీరింగ్ శాఖ ఉన్నతాధికారులు, కార్యనిర్వహణ ఇంజినీర్లు, ఉప కార్యనిర్వహణ ఇంజినీర్లు, పారిశుద్ధ్య విభాగం అధికారులు, జలమండలి అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, విద్యుత్ శాఖ అధికారులు పాల్గొన్నారు. అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పనిచేసి, అవసరమైన క్షేత్రస్థాయి తనిఖీలు పూర్తి చేసి ఉత్సవాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను ముందుగానే పూర్తిచేయాలని జోనల్ కమిషనర్ ఆదేశించారు. ప్రజల భద్రత, ట్రాఫిక్ నియంత్రణ, పారిశుద్ధ్యం, రహదారుల నిర్వహణ, విద్యుత్ భద్రత, విద్యుత్ దీపాల ఏర్పాటు, నిమజ్జన ప్రాంతాల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. గణేష్ ఉత్సవ నిర్వాహకులు, భక్తులు పోలీస్, జీహెచ్ఎంసీ, విద్యుత్, జలమండలి, నీటి పారుదల తదితర శాఖలకు సహకరించాలని, అధికారులు సూచించిన ఊరేగింపు మార్గాలు, సమయాలు, భద్రతా నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని జోనల్ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.

# కమిటీ హాల్‌కు శంకుస్థాపన

**మునుగనూరు టెలిఫోన్ కాలనీలో ఘనంగా కార్యక్రమం**



**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** అబ్దుల్లాపూర్‌మెట్ మండలం మునుగనూరు గ్రామ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో కమిటీ హాల్ నిర్మాణానికి ఘనంగా శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించారు. కాలనీ అధ్యక్షురాలు కే. సౌజన్య భారతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాలనీ వాసులు కుటుంబ సమేతంగా ఉత్సాహంగా పాల్గొన్నారు. పురోహితుల వేదమంత్రాల నడుమ గణపతి పూజ, పుణ్యావచనం, భూసూక్త పఠనం తదితర పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం నవరత్నాలు, పంచలోహాలు, పంచామృతాలతో శంకువును భూమిలో ప్రతిష్ఠించి కమిటీ హాల్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమం అనంతరం కాలనీ వాసులు తీర్థప్రసాదాలు స్వీకరించారు. కమిటీ హాల్ నిర్మాణానికి సహకరించిన కాంగ్రెస్ సీనియర్ నాయకులు గుత్తా వెంకట్ రెడ్డి, మాజీ కౌన్సిలర్ సంగీత మోహన్ గుప్తా, కమిటీ సభ్యులు, కాలనీ వాసులకు అసోసియేషన్ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# మాదాపూర్ ఇనార్బిట్ రోడ్డు ప్రమాదం

- **నిందితుడి అరెస్టుపై కూకట్‌పల్లి డీసీపీ స్పష్టత**
- **నిబంధనల ప్రకారమే చర్యలు.. ఒత్తిళ్లు లేవన్న డీసీపీ రితిరాజ్**



**సైబరాబాద్ విశాల భారతి:** ఇనార్బిట్ మాల్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదం కేసులో నిందితుడిని అరెస్టు చేయలేదన్న ఆరోపణలను కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ ఖండించారు. ఈ నెల 16వ తేదీన నమోదైన క్రైమ్ నంబరు 1238/2026 కేసులో భారతీయ న్యాయ సంహిత 106(1) సెక్షన్ కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.ప్రమాదం జరిగిన వెంటనే వాహన డ్రైవర్‌ను అదుపులోకి తీసుకుని మద్యం, డ్రగ్స్ పరీక్షలు నిర్వహించగా నెగెటివ్‌గా వచ్చాయని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ పేర్కొన్నారు. రక్త నమూనాలను ఫోరెన్సిక్ ల్యాబ్‌కు పంపించామని, ప్రమాద వాహనాన్ని స్వాధీనం చేసుకుని మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ తనిఖీకి పంపామని, నివేదిక రావలసి ఉందన్నారు. అందుబాటులో ఉన్న అంశాలను పరిగణనలోకి తీసుకుని గరిష్టంగా ఐదేళ్ల శిక్ష పడే సెక్షన్‌ను నమోదు చేసినట్లు వివరించారు.ఏడేళ్ల లోపు శిక్ష పడే నేరాల్లో అరెస్టు అవసరాన్ని భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 35వ సెక్షన్, సుప్రీంకోర్టు బీహార్ రాష్ట్రం కేసులో అర్నేష్‌కుమార్ ఇచ్చిన మార్గదర్శకాల ప్రకారం పరిశీలించాల్సి ఉంటుందన్నారు. ఆ సమయంలో లభించిన ఆధారాలను నిష్పాక్షికంగా పరిశీలించగా నిందితుడిని అరెస్టు చేయాల్సిన పరిస్థితులు లేవని గుర్తించామని, అందుకే 35 సెక్షన్ కింద నోటీసు జారీ చేసి దర్యాప్తునకు సహకరించాలని ఆదేశించినట్లు కూకట్‌పల్లి డీసీపీ స్పష్టం చేశారు.దర్యాప్తు అధికారి తీసుకున్న నిర్ణయం చట్టపరమైన నిబంధనల ప్రకారమే జరిగిందని, ఎలాంటి ఒత్తిళ్లతోనూ అరెస్టు చేయలేదన్న ఆరోపణలు సరికావని తెలిపారు. ప్రస్తుతం దర్యాప్తు కొనసాగుతోందని, మోటారు వెహికల్ ఇన్‌స్పెక్టర్ నివేదిక, ఇతర సాక్ష్యాధారాలను సేకరించి పరిశీలించిన తర్వాత అవసరమైతే అరెస్టుతో సహా తదుపరి చర్యలు చట్ట ప్రకారం తీసుకుంటామని కూకట్‌పల్లి డీసీపీ రితిరాజ్ వెల్లడించారు.

# హైదరాబాద్ నుంచి ఢిల్లీకి సోను యాదవ్ సైకిల్ యాత్ర ప్రారంభం

- **జెండా ఊపి ప్రారంభించిన కూన శ్రీశైలం గౌడ్**



**కుత్బుల్లాపూర్ (విశాల భారతి):** వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలని ఆకాంక్షిస్తూ ఉత్తరప్రదేశ్‌కు చెందిన సోను యాదవ్ చేపట్టిన సైకిల్ యాత్ర శుక్రవారం కుత్బుల్లాపూర్ నుంచి ప్రారంభమైంది. కుత్బుల్లాపూర్ నుంచి ఢిల్లీలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు సుమారు మూడు నెలల పాటు సాగనున్న ఈ యాత్రను మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ, దేశ భవిష్యత్తుపై తన రాజకీయ ఆకాంక్షను వ్యక్తం చేస్తూ సుదీర్ఘ సైకిల్ యాత్ర చేపట్టిన సోను యాదవ్‌ను అభినందించారు. ఎలాంటి ప్రతికూల పరిస్థితులనైనా ఎదుర్కొంటూ పట్టుదలతో యాత్ర కొనసాగిస్తున్న అతని సంకల్పం అభినందనీయమన్నారు. వచ్చే ఎన్నికల్లో కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కావాలనే సోను యాదవ్ ఆకాంక్ష నెరవేరాలని ఆకాంక్షించారు. ఇలాంటి యాత్రలు ప్రజాస్వామ్య చైతన్యానికి దోహదపడతాయని పేర్కొన్నారు. సోను యాదవ్ మాట్లాడుతూ తన యాత్ర తెలంగాణ, కర్ణాటక, మధ్యప్రదేశ్ రాష్ట్రాల మీదుగా సాగి ఢిల్లీలో ముగుస్తుందని, దాదాపు మూడు నెలల పాటు వేలాది కిలోమీటర్లు సైకిల్‌పై ప్రయాణిస్తూ ప్రజలను కలుసుకుంటానని తెలిపారు. దేశంలో కాంగ్రెస్‌కు మద్దతుగా చైతన్యం తీసుకురావడమే తన లక్ష్యమని చెప్పారు.ఈ కార్యక్రమంలో మేడ్చల్‌మల్కాజిగిరి డీసీసీ ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని సోను యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

# మదీనాగూడలో బోర్‌వెల్ కార్మికుడు అదృశ్యం

- **బాత్‌రూంకు వెళ్తానని చెప్పి వెళ్లిన వ్యక్తి**
- **ఛత్తీస్‌గఢ్‌కు చెందిన జీత్ రూ రామ్ కశ్యప్‌గా గుర్తింపు**
- **కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న మియాపూర్ పోలీసులు**



**సైబరాబాద్ , విశాలభారతి:** ఉపాధి కోసం ఛత్తీస్‌గఢ్ నుంచి హైదరాబాద్ వచ్చిన ఓ బోర్‌వెల్ కార్మికుడు అకస్మాత్తుగా అదృశ్యమయ్యాడు. బాత్‌రూంకు వెళ్తానని తోటి పనిచేసే వ్యక్తికి చెప్పి వెళ్లి, తిరిగి రాని ఘటన మదీనాగూడ పోలీసు స్టేషన్ పరిధిలోని అవంతి ఎన్‌క్లేవ్‌లో వెలుగు చూసింది. సంఘటన వివరాలు ఇలా ఉన్నాయి.. ఛత్తీస్‌గఢ్‌కు చెందిన జీత్ రూ రామ్ కశ్యప్ (57) బోర్‌వెల్ పనుల నిమిత్తం నగరానికి వచ్చాడు. ఈ నెల 17న మదీనాగూడలోని అవంతి ఎన్‌క్లేవ్‌లో డ్రిల్లింగ్ పనులకు వెళ్లాడు. ఉదయం 10 గంటల ప్రాంతంలో బాత్‌రూంకు వెళ్లి వస్తానని చెప్పి పక్కకు వెళ్లాడు. ఎంతసేపటికీ తిరిగి రాకపోవడంతో అనుమానం వచ్చిన తోటి కార్మికులు, యజమాని రవీందర్ రెడ్డి చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించారు.అన్ని చోట్లా వెతికినా అతని ఆచూకీ లభించకపోవడంతో ఆందోళన చెందిన యజమాని వెంటనే మియాపూర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశారు. ఆయన ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని, పరిసర ప్రాంతాల సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ కశ్యప్ ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు.

# జీవో 97పై విద్యార్థుల గళం

- **పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి మద్దతు**

**విశాల భారతి, అబ్దుల్లాపూర్‌మెట్ :** పాలిటెక్నిక్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జీవో నంబర్ 97ను రద్దు చేయాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డికి వినతిపత్రం అందజేశారు. అబ్దుల్లాపూర్‌మెట్‌లోని సంజయ్ గాంధీ మెమోరియల్ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులతో కలిసి ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గుండె శివకుమార్ మాట్లాడుతూ.. పాలిటెక్నిక్ విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, జీవో నంబర్ 97ను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను మాజీ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి దృష్టికి తీసుకెళ్లగా, పాలిటెక్నిక్ విద్యార్థుల పోరాటానికి సంపూర్ణ మద్దతు ప్రకటించారని గుండె శివకుమార్ తెలిపారు. విద్యార్థుల సమస్యల్లో న్యాయం ఉందని పేర్కొన్న నర్సిరెడ్డి, వారి సమస్యలపై రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. పాలిటెక్నిక్ విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జీవో నంబర్ 97ను వెంటనే రద్దు చేసి, విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు గుండె శివకుమార్, ఎస్ఎఫ్ఐ నాయకులు పాషా, సాయి, విద్యార్థులు గౌస్, పునీత్, చరణ్, సాయి దుర్గ తదితరులు పాల్గొన్నారు.



అక్రమ నిర్మాణాలను అడ్డుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగమే వాటికి అండగా నిలుస్తోందా? సర్కిల్–49 పరిధిలో టౌన్ ప్లానింగ్ సూపర్వైజర్ అక్బర్ వ్యవహారశైలిపై వెల్లువెత్తుతున్న ఆరోపణలు ఇప్పుడు ఈ ప్రశ్నకు తావిస్తున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నిర్మాణాలు సాగుతున్నా పట్టించుకోవడం లేదని, ఫిర్యాదులు అందుతున్నా చర్యలు తీసుకోవడంలో నిర్లక్ష్యం చేస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు.

# అక్రమ నిర్మాణాలకు అక్బర్ అండా?

**సర్కిల్–49లో టౌన్ ప్లానింగ్ వ్యవహారాలపై ఆరోపణలు**

**ముడుపుల దందాపై ఉన్నతాధికారులకు ఫిర్యాదుల వెల్లువ**



ప్రభు పాద లేఔట్‌లో రత్నదీప్ వెనకాల భారీ అక్రమ షెడ్డు



కాంతి వనం ఎదురుగా శిల్ప వ్యాలీ రోడ్డులో చేపడుతున్న అక్రమ షెడ్డు

**సైబరాబాద్ – విశాల భారతి**

సర్కిల్-49 పరిధిలోని పలు ప్రాంతాల్లో అనుమతులు లేకుండా షెడ్లు, అదనపు అంతస్తులు, భారీ నిర్మాణాలు వెలుస్తున్నాయని స్థానికులు చెబుతున్నారు. సెట్‌బ్యాక్‌లు పాటించకపోవడం, పార్కింగ్ స్థలాలు లేకపోవడం, అనుమతులకు భిన్నంగా నిర్మాణాలు చేపట్టడం వంటి ఉల్లంఘనలు కనిపిస్తున్నా అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తున్నారనే విమర్శలు ఉన్నాయి. దీంతో అక్రమ నిర్మాణదారులకు అధికారుల అండ ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**ముడుపుల ఆరోపణలు...!**

అక్రమ నిర్మాణాలను నిలిపివేయాల్సిన అధికారులు వాటి యజమానులతో కుమ్మక్కవుతున్నారనే ఆరోపణలు తీవ్రంగా వినిపిస్తున్నాయి. నిర్మాణదారుల నుంచి ముడుపులు తీసుకుని నిబంధనలను పక్కనపెడుతున్నారని కొందరు స్థానికులు ఆరోపిస్తున్నారు.అక్బర్ పాత్రపై సమగ్ర విచారణ జరిపితే అసలు వాస్తవాలు వెలుగులోకి వస్తాయని వారు కోరుతున్నారు.

**నోటీసులతోనే కాలయాపన...?**

అక్రమ నిర్మాణాలపై ఫిర్యాదులు చేసినా నోటీసులు జారీ చేస్తామని చెప్పడం తప్ప క్షేత్ర స్థాయిలో కఠిన చర్యలు తీసుకోవడం లేదని స్థానికులు అంటున్నారు. నోటీసుల ప్రక్రియ పేరుతో వ్యవహారాన్ని రోజుల తరబడి సాగదీయడం, అనంతరం ఫైళ్లు పెండింగ్‌లో పడేయడం వల్ల అక్రమ నిర్మాణాలు పూర్తయ్యే పరిస్థితి నెలకొందని ఆరోపిస్తున్నారు. ఒకవైపు నిర్మాణాలు వేగంగా సాగుతుంటే.. మరోవైపు అధికారుల చర్యలు మాత్రం కాగితాలకే పరిమితమవుతున్నాయని విమర్శిస్తున్నారు.

**అధికారుల మౌనం ఎందుకు...?**

ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను పరిశీలించి అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత టౌన్ ప్లానింగ్ అధికారులపై ఉంది. అలాంటిది సర్కిల్-49లో వరుసగా అక్రమ నిర్మాణాల ఆరోపణలు వస్తున్నా ఉన్నతాధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఒక అధికారి స్థాయిలో ఇన్ని ఆరోపణలు వినిపిస్తున్నప్పుడు అంతర్గత విచారణకు ఆదేశించకపోవడంపై కూడా స్థానికులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు.

## విచారణకు డిమాండ్

అక్రమ నిర్మాణాలకు ఎవరు అండగా నిలుస్తున్నారో, ఫిర్యాదులపై ఎందుకు చర్యలు తీసుకోలేదో తేల్చేందుకు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. నిర్మాణ అనుమతుల ఫైళ్లను, జారీ చేసిన నోటీసులను, వాటిపై తీసుకున్న చర్యలను పరిశీలించాలని కోరుతున్నారు. ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై శాఖాపరమైన కఠిన చర్యలు తీసుకోవాలని, అక్రమ నిర్మాణాలకు సహకరించిన వారిపై కూడా చట్టపరంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేస్తున్నారు. అక్రమాలను అరికట్టాల్సిన టౌన్ ప్లానింగ్ విభాగంలోనే అవకతవకలకు తావుంటే ప్రజలకు నిబంధనలపై నమ్మకం ఎలా కలుగుతుందనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి. సర్కిల్–49లోని అక్రమ నిర్మాణాలపై ఉన్నతాధికారులు ప్రత్యేక దృష్టి సారించి వాస్తవాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది. అక్బర్‌పై వస్తున్న ఆరోపణలపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.



నల్లగండ్ల హుడాలో కాలనీలో 100 ఫీట్ రోడ్లో వెలసిన అక్రమ షెడ్డు



నల్లగండ్ల హుడా కాలనీలో 100 ఫీట్ల మెయిన్ రోడ్డుకు అనుమతులకు విరుద్ధంగా నిర్మిస్తున్న షెడ్



# ప్రభుత్వ జూనియర్ కళాశాల సమస్యలపై విద్యార్థుల ఆందోళన

- **ఏబీవీపీ ఆధ్వర్యంలో నిరసన**
- **ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఇంటి ముట్టడికి యత్నం**
- **విద్యార్థులను అడ్డుకున్న పోలీసులు రోడ్డుపై బైఠాయించి ధర్నా**
- **ఏబీవీపీ నాయకుల అరెస్ట్ ఉద్రిక్తత**

**విశాలభారతి, కామారెడ్డి ;** కామారెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో నెలకొన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ ఆధ్వర్యంలో విద్యార్థులు శుక్రవారం ఆందోళనకు దిగారు. కళాశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న మౌలిక వసతులు, విద్యా సౌకర్యాలు, ఇతర సమస్యలను పలుమార్లు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లినా ఇప్పటివరకు పూర్తిస్థాయిలో పరిష్కారం లభించలేదని ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు 30 ఆరోపించారు. విద్యార్థుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ అలీని కలిసి వినతిపత్రం అందజేయాలని ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు నిర్ణయించారు. ఈ క్రమంలో ఆయన నివాసం వద్దకు వెళ్లేందుకు ప్రయత్నించగా పోలీసులు ముందస్తుగా అప్రమత్తమై వారిని అడ్డు అడ్డుకున్నారు. దీంతో విద్యార్థులు, ఏబీవీపీ నాయకులు పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

**రోడ్డు పై బైఠాయించి ధర్నా...**

పోలీసులు తమను అడ్డుకోవడాన్ని నిరసిస్తూ విద్యార్థులు రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కళాశాలలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల ఆందోళనతో జిల్లా కేంద్రంలో కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం ఏర్పడి ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

విద్యార్థులను అక్కడి నుంచి తరలించేందుకు పోలీసులు ప్రయత్నించడంతో ఇరువర్గాల మధ్య వాగ్వాదం చోటుచేసుకుంది. తమ సమస్యలు పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని విద్యార్థులు స్పష్టం చేశారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో పోలీసులు అదనపు బలగాలను లను మోహరించి పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు చర్యలు చేపట్టారు. ఏబీవీపీ నాయకుల అరెస్ట్ ఆందోళన మరింత తీవ్రతరం కాకుండా పోలీసులు పలువురు ఏబీవీపీ నాయకులను అదుపులోకి తీసుకున్నారు. నిరసనలో పాల్గొన్న నాయకులను అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. దీంతో పోలీసుల తీరుపై ఏబీవీపీ నాయకులు, విద్యార్థులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు, తరగతి గదులు, తాగునీరు, మరుగుదొడ్లు, విద్యా సౌకర్యాలు తదితర సమస్యలను అధికారులు తక్షణమే పరిశీలించి పరిష్కరించాలని ఏబీవీపీ నాయకులు డిమాండ్ చేశారు. విద్యార్థుల సమస్యలను నిర్లక్ష్యం చేస్తే భవిష్యత్తులో ఆందోళనలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. విద్యార్థుల ఆందోళన నేపథ్యంలో కామారెడ్డి జిల్లా కేంద్రంలో కొద్దిసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొనగా, పోలీసులు పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చారు. విద్యార్థుల సమస్యలపై సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని విద్యార్థులు కోరుతున్నారు.

# ఆటో కార్మికుల సమస్యల పరిష్కారానికి 24 నుంచి రాష్ట్రవ్యాప్త బంద్



- **UTUC ఆధ్వర్యంలో ఆటో సేవల నిలిపివేతకు పిలుపు**

**విశాలభారతి, నిజామాబాద్ :** ఆటో కార్మికుల సమస్యలు, న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోరుతూ ఈ నెల 24వ తేదీ నుంచి రాష్ట్రవ్యాప్తంగా ఆటో సేవలను నిలిపివేయనున్నట్లు యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (UTUC) ప్రకటించింది. నాందేవాడలోని RSP పార్టీ జిల్లా కార్యాలయంలో UTUC జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో ఈ మేరకు వెల్లడించారు. ఈ సందర్భంగా UTUC జిల్లా కన్వీనర్ కటారి రాములు మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం, సంబంధిత శాఖలు ఆటో కార్మికుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఆర్టీసీ యాజమాన్యానికి ఈవీ ఆటోలు ఇవ్వాలనే ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలని, ఆటో రవాణా రంగ కార్మికుల కోసం ప్రత్యేక సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్, నిత్యావసర వస్తువుల ధరలు భారీగా పెరిగిన నేపథ్యంలో ఆటో చార్జీలను పెంచాలని పేర్కొన్నారు. ఓలా, ఉబర్, రాపిడో వంటి ప్రైవేట్ యాప్‌లకు ప్రత్యామ్నాయంగా ప్రభుత్వం ప్రజా ప్రయోజనాల కోసం ప్రత్యేక యాప్‌ను అందుబాటులోకి తీసుకురావాలని సూచించారు. ఉబర్, రాపిడో ద్వారా అక్రమంగా నడుస్తున్న టూ వీలర్ టాక్సీలను నిషేధించి ఆటో కార్మికుల జీవనోపాధిని కాపాడాలని కోరారు. ఎన్నికల హామీ ప్రకారం ఆటో డ్రైవర్లకు సంవత్సరానికి రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని, ఆటో డ్రైవర్లను ఈచలాన్ల నుంచి మినహాయించాలని డిమాండ్ చేశారు. జీవో నెం.263లో పేర్కొన్న మిగిలిన ప్రయోజనాలను అమలు చేయాలని, వాహన సారథి పోర్టల్‌లో ఆటో డ్రైవింగ్ లైసెన్స్ సదుపాయాన్ని కొనసాగించాలని కోరారు. జీవో ఎంఎస్ నెం.60 ప్రకారం రవాణా వాహనాలకు రేడియం స్టిక్కర్లు తప్పనిసరి చేసిన నిబంధన నుంచి ఆటోలకు మినహాయింపు ఇవ్వాలని పేర్కొన్నారు. గిగ్, ప్లాట్‌ఫారమ్ ఆధారిత సోషల్ సెక్యూరిటీ బోర్డులో ఆటో, క్యాబ్ కార్మిక సంఘాలకు ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. ఆటో కార్మికులకు యాక్సిడెంట్ బీమాను కొనసాగించడంతో పాటు సాధారణ మరణాలకు కూడా బీమా వర్తించేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. 50 సంవత్సరాలు పూర్తయిన ఆటో కార్మికులకు నెలవారీ పింఛన్ అందించాలని, ఆత్మహత్య చేసుకున్న ఆటో కార్మికుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. ఈ నెల 24వ తేదీ నుంచి చేపట్టనున్న రాష్ట్రవ్యాప్త ఆటో బంద్‌ను విజయవంతం చేయాలని కటారి రాములు పిలుపునిచ్చారు. ఆటో కార్మికులు, ప్రయాణికులు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, ప్రజాస్వామిక శక్తులు, సామాజిక సంస్థలు బంద్‌కు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఆటో కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించకపోతే రాష్ట్ర రవాణా వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే పరిస్థితి ఏర్పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిట్లా నరేష్, విన్ను గౌడ్, అబ్దుల్ ముజీబ్, ఇమ్రాన్, బాల ముకుంద, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# బాలీవుడ్ ఎంట్రీపై భాగ్యశ్రీ బోర్సేకు షాక్

టాలీవుడ్‌లో తన అందం, నటనతో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న యంగ్ హీరోయిన్ భాగ్యశ్రీ బోర్సేకు సంబంధించిన ఓ బాలీవుడ్ వార్త తాజాగా ఆసక్తికరంగా మారింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆదిత్య రాయ్ కపూర్, దర్శకుడు మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న భారీ యాక్షన్ లవ్‌స్టోరీలో భాగ్యశ్రీ హీరోయిన్‌గా ఎంపికైందంటూ గత కొద్దిరోజులుగా జోరుగా ప్రచారం జరిగింది. అయితే ఈ వార్తలపై తాజాగా బాలీవుడ్ నిర్మాణ సంస్థ టీసిరీస్ స్పందించింది. ఈ ప్రచారాన్ని టీసిరీస్ ప్రతినిధులు అధికారికంగా ఖండించారు. ఈ సినిమాలో భాగ్యశ్రీ బోర్సే కథానాయికగా నటిస్తోందన్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని స్పష్టం చేశారు. సినిమాలో హీరోయిన్‌గా ఎవరు నటించబోతున్నారనే విషయాన్ని త్వరలోనే అధికారికంగా వెల్లడిస్తామని తెలిపారు. ఆదిత్య రాయ్ కపూర్, మిలాప్ జవేరీ కాంబినేషన్‌లో తెరకెక్కనున్న ఈ ప్రాజెక్ట్‌పై ప్రస్తుతం భారీ అంచనాలు ఉన్నాయి. ప్రేమ, యాక్షన్, ఎమోషన్స్ మేళవింపుతో ఈ చిత్రాన్ని రూపొందించనున్నట్లు దర్శకుడు మిలాప్ జవేరీ గతంలో వెల్లడించారు. ప్రేమకథలను తెరకెక్కించడంలో తనదైన శైలిని చూపించిన మిలాప్ జవేరీ.. 'మర్జావాన్', 'ఏక్ దివానే కీ దివానియత్' వంటి సినిమాలతో గుర్తింపు తెచ్చుకున్నారు. ఈసారి ఆదిత్య రాయ్ కపూర్‌తో మరింత ఇంటెన్స్ లవ్‌స్టోరీని తెరకెక్కించేందుకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. భాగ్యశ్రీ బోర్సేకు బాలీవుడ్ కొత్తేమీ కాదు. 'యారియాన్ 2', 'చందు ఛాంపియన్' వంటి చిత్రాల్లో చిన్న పాత్రల్లో కనిపించిన ఆమె.. హీరోయిన్‌గా మాత్రం ఇప్పటివరకు పెద్ద ప్రాజెక్ట్‌లో అవకాశం దక్కించుకోలేదు. ఆదిత్య రాయ్ కపూర్ సినిమా ద్వారా బాలీవుడ్‌లో హీరోయిన్‌గా గ్రాండ్ ఎంట్రీ ఇస్తుందంటూ వచ్చిన వార్తలు కూడా ఇప్పుడు అవాస్తవంగా తేలాయి. భాగ్యశ్రీ బోర్సే రవితేజ నటించిన 'మిస్టర్ బచ్చన్' సినిమాతో టాలీవుడ్‌లోకి హీరోయిన్‌గా అడుగుపెట్టింది. తొలి సినిమాతోనే తన గ్లామర్‌తో పాటు నటనతోనూ తెలుగు ప్రేక్షకులను ఆకట్టుకుంది. ఆ తర్వాత వరుస అవకాశాలు ఆమె తలుపు తట్టాయి.దుల్కర్ సల్మాన్, రానా దగ్గుబాటి, సముద్రఖని కీలక పాత్రల్లో నటించిన తమిళ చిత్రం 'కాంత' లోనూ భాగ్యశ్రీ నటించింది. ఈ సినిమాలో ఆమె నటనకు మంచి స్పందన లభించింది. అక్కినేని అఖిల్ నటించిన 'లెనిన్' చిత్రంలోనూ భాగ్యశ్రీ హీరోయిన్‌గా కనిపించింది. ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో శివ కార్తికేయన్ సరసన కమల్ హాసన్ నిర్మాణంలో తెరకెక్కుతున్న 'సేయోన్' సినిమాలో నటిస్తోంది.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gangarapu Vijay. RNI No APTEL/2010/32877.